VISALAANDHRA Phone 5301

ఉదయం

Regd No. H. 201

విశాలాంధ్ర

నంపుటి 19 నంచిక 36] విజయవాడ 24—4—1969 గురువారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

గౌతమి పంపులు
వాడి మీ నీటి సమస్యలను తీర్చుకోండి
సాంకేతిక పరిజ్ఞానంతో అండ సర్వింగ్ సర్వీస్
మీకు కావలసిన మోటార్లు, పంపులు మీ దగ్గరే విజయవాడ 2.

మే నెలాఖరులోగా ప్రధాన మంత్రి అష్ట సూత్ర పథకం అమలు

ఎ. పి. సి. సి సర్వ సభ్య సమావేశంలో తెలంగాణా సమస్యపై ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 23

తెలంగాణా సమస్యల పరిష్కృతికి ప్రధాని ప్రకటించిన అష్టసూత్ర పథకాన్ని మే ఆఖరులోగా అమలు పరచటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

మూడురోజుల ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశం ముగింపు సందర్భంగా ప్రసంగిస్తూ తెలంగాణా ప్రయోజనాల రక్షణ కల్పించేందుకు వీలుగా ప్రాంతీయ కమిటీకి చట్టబద్ధ అధికారాలు యిచ్చేందుకు తను వ్యతిరేకంకాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

తెలంగాణా సమస్య పరిష్కృతికి ప్రధాన మంత్రి రూపొందించిన 8 అంశాల ప్రణాళిక ప్రకారం ఏర్పాటుచేసే విధివత్తాధికార కమిటీ నివేదికపై ప్రభుత్వం వెంటనే తగు నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. 8 అంశాల ప్రణాళిక అమలుకు "మే" నెలను గడువుగా బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

తన రాజీనామాకొరకు చేస్తున్న డిమాండ్ విషయం ప్రస్తావిస్తూ, స్వార్థపర రాజకీయ వేత్తల దుష్ప్రచారానికి నేను తలవంచను. రాజీనామా డిమాండ్‌ను తిరస్కరిస్తాను అని శ్రీ రెడ్డి అన్నారు. "దౌర్బల్యాలను తప్పించుకుని పారిపోలేను" అని అన్నారు.

తనమీద, తన ప్రభుత్వం మీద కొంతమంది సాగిస్తున్న దుష్ప్రచారాన్ని, మాటో, గోబెల్సు ఎత్తుగడలతో శ్రీ రెడ్డి పోల్చారు.

గత మూడు మాసాలుగా జరుగుతున్న హింసాయుత ఆందోళన పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు ఆరోగ్యకరమైన ప్రజా జీవితానికి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికితగ్గ సర్వులు సహాయపడవని అన్నారు.

ప్రజా ఉద్యమం పేరుతో కొంతమంది స్వార్థపరులు అమాయక విద్యార్థులను పనిగట్టి రెచ్చగొడుతున్నారని అన్నారు. ఆందోళన ప్రజాఉద్యమ మనటాన్ని శ్రీ రెడ్డి నిరాకరించారు.

హైదరాబాద్ లోను, చుట్టు ప్రక్కల జరిగిన పరిణామాలు ప్రభుత్వ ప్రయత్నాల వలననే వచ్చాయని అన్నారు.

ఇరవైఏళ్ల రాజకీయ జీవితం, సేవ అనంతరం తాను ముఖ్యమంత్రి నయ్యానని అన్నారు. పాపనభ్యుదయిన వెంటనే మంత్రి వర్గంలోకి నేను రాలేదు అని శ్రీ రెడ్డి తెలియచేశారు.

రక్షణలు అమలు సరిగ్గా జరగటంలో అక్కడక్కడి తప్పులు జరిగివుండవచ్చు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందనడం త్రోసిపుచ్చలేని వాస్తవం అని శ్రీ రెడ్డి అన్నారు.

కేంద్ర విధానాల్లో మార్పు అవసరం

దేశాన్ని సమతూకంగా అభివృద్ధి పరచేందుకు కేంద్ర విధానాల్లో మార్పు అవసరమని ఆయన అన్నారు.

ఇటీవల జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో తాను చేసిన విమర్శ కాంగ్రెసేతర ముఖ్యమంత్రులుచేసినవిమర్శల లక్ష్యం తీవ్రంగా వున్నదని, కేంద్ర విధానాల్లో మార్పు అవసరమని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ కూడా కోరారనీ, ఎటువంటి మార్పు అవసరమనే విషయంపై వేరు వేరు అభిప్రాయాలున్నాయని ఆయన అన్నారు.

విద్యార్థులు ఆందోళనను ఉపసంహరించుకోవాలని, ప్రత్యేక తెలంగాణావాదులు తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలని ఆయన కోరారు.

కాంగ్రెసు సభ్యులు రాష్ట్రంలో పర్యటించి ప్రజలను యీసమస్యపై విద్యావంతులను చేయాలనీ వచ్చే నెలలో రాష్ట్రంలో పర్యటిస్తానని ఆయన తెలిపారు.

తాంతియాతోపే అవశేషాలు బ్రిటిష్ అధికారులచే భారత్‌కు అందజేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

1857 స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ ప్రభుత్వంచే ఉరితీయబడ్డ అమర వీరుడు తాంతియాతోపే అంగవస్త్రం, తలవెంట్రుకలను గతనెలలో బ్రిటిష్ సైనికాధికారులు భారత్‌కు అందజేశారని నేడు లోక్‌సభలో విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ రాతపూర్వక సమాధానం మిచ్చారు.

తాంతియాతోపే అవశేషాలు భారత్‌కు అందాయనీ వానిని ప్రదర్శించాలనే ప్రతిపాదన నున్నదని మంత్రి అన్నారు.

డా॥ సుశీలానయ్యర్ నిరాహారదీక్ష విరమణ

లక్నో, ఏప్రిల్ 23

ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో సారాయి దుకాణాలను మూసివేయాలని ఈనెల 16వ తేదీనుండి నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించిన డాక్టరుసుశీలానయ్యర్ నేటి మధ్యాహ్నం తమ దీక్షను విరమించుకున్నారు.

కాశ్మీర్ సమస్యపై సోవియట్ దృఢవైఖరి లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భారత్ - పాకిస్తాన్ ద్విపక్ష చర్చల ద్వారానే కాశ్మీర్ సమస్య పరిష్కరింపబడుతుందనే రష్యా వైఖరిలో మార్పులేదని విదేశీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ శ్రీ వై. డి. శర్మకు వ్రాతపూర్వకంగానేడు లోక్‌సభలో చెప్పారు.

చెర్యాలకాల్పుల్లో యిద్దరి మృతి

రాజధానిలో నేడు మరికొన్ని అరెస్టులు

హైదరాబాద్, ఏప్రిల్ 23

వరంగల్ జిల్లా చెర్యాలలో నిన్న జరిగిన పోలీసు కాల్పుల్లో యిద్దరు మృతిచెందారని నేడు యిక్కడికి అందినఅధికార సమాచారం తెలుపుతున్నది.

నిన్నటి పోలీసు కాల్పుల పూర్తివివరాలు వివరంగా నేడు అందాయి.

1000 మంది ప్రదర్శకులు ఊరేగింపుగా పోలీసు స్టేషన్‌కువెళ్ళి స్టేషన్ బయట తెలంగాణా మంత్రుల దిష్టిబొమ్మలను దహనం గావించారనీ ఆ తరువాత పోలీసు స్టేషన్‌పై రాళ్ళు, సోడా బుడ్లను విసిరారని అధికార సమాచారం తెలియచేస్తున్నది

ఈ జనసమూహం సబ్-ఇన్‌స్పెక్టరు యింటిపై దాడిచేసి మోటార్ సైకిల్‌తో సహా అతని వస్తువులన్నీ దహనం గావించారనీ ఆడుగురు పోలీసులు, సబ్‌యిన్స్‌పెక్టరు గాయపడ్డారనీ, అధికార సమాచారంలో వుంది.

రాజధానిలో అరెస్టులు

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఇక్కడి సచివాలయం ముందు ధర్నా జరిపిన 14 మంది బాలురను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

గత శుక్రవారం ఒక జిహారంగసభలో రెచ్చగొట్టే ధోరణిలో ఉపన్యసించిన విద్యార్థి నాయకుడు శ్రీ బి. రమాకాంతను నేడు అరెస్టు చేశారు.

ఆదిలాబాద్‌లో ఆర్. టి. సి. బస్సు దగ్ధం

ఆదిలాబాదుజిల్లాలోని భీమవరం సమీపంలో దాదాపు 50 మంది గూండాలు నిన్న ఆర్.టి.సి. బస్సుకు నిప్పు పెట్టారని బస్సు పూర్తిగా దగ్ధమై పోయిందని తెలియవచ్చింది.

నిన్న ముగురులో 17 మందిని అరెస్టు చేశారు. నిన్నటి ఘటనలను పురస్కరించుకొని వరంగల్‌లో నలుగురిని, మహబూబ్ నగర్‌జిల్లా వనపర్తిలో ఐదుగురిని అరెస్టు చేశారు.

తెలంగాణా రక్షణల అమలుకు గ్యారంటీ

వరంగల్ పట్టణ కమ్యూనిస్టు, కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీల కార్యదర్శుల డిమాండ్

వరంగల్, ఏప్రిల్ 23

రాష్ట్రాంగాన్ని తెలంగాణారక్షణలకు అనుగుణంగా సవరించి, వెంటనేఅఖిలపక్ష సమావేశాన్నిఏర్పాటుచేసి ప్రస్తుతంతెలంగాణాలో నెలకొనివున్నతీవ్రపరిస్థితినిచక్కదిద్దాలనేడు వరంగల్‌పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎం. కాళిదాస్, పట్టణ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కార్యదర్శి శ్రీ భగవాన్‌దాసు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి వాస్తవాలను గ్రహించకుండా ఆందోళన జరుపుతున్న విద్యార్థులు, నాయకులను అరెస్టు చేయటంపట్ల వారు విముఖతను వ్యక్తం చేశారు.

వెంటనే ఆందోళన సందర్భంగా అరెస్టు అయిన వారిని విడుదల చేయాలనీ, తెలంగాణ ప్రజల వాస్తవ సమస్యలను అర్థంచేసుకోకుండా అరెస్టులకు పూనుకోవడంవల్ల పరిస్థితి యింకా క్షీణించి రాష్ట్రసమైక్యతకు ముప్పువాటిల్లుతుందని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదంలో స్త్రీ దుర్మరణం

మహబూబ్ నగర్ జిల్లాలో

హైదరాబాదు ఏప్రిల్ 23

మహబూబ్‌నగర్‌జిల్లా లక్ష్మీపేటలో గత అదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒక స్త్రీ మరణించింది.

[illegible]

వ్యవసాయపు భూములపై ఆస్తిపన్ను

వరంగల్ మునిసిపాలిటీలో

హైదరాబాదు, ఏప్రిల్ 23

వరంగల్ మున్సిపల్ సరిహద్దుల్లో కేవలం వ్యవసాయానికి ఉపయోగించే భూమిపై ఆస్తిపన్ను వేయాలని రాష్ట్ర గవర్నర్ వరంగల్ మున్సిపాలిటీని ఆదేశించారు.

ఈదేశం మున్సిపల్ కౌన్సిల్‌తో సంప్రదించిన అనంతరం యివ్వబడింది.

మామి 1వస్తుతో 25 శాతం ఆస్తి పన్ను రూపంలో మున్సిపల్ సరిహద్దుల్లోని వ్యవసాయ భూములకు ఈ నెల ఒకటవ తేదీ నుండి చెల్లించవలసి వుంటుంది.

వరంగల్లులో పోలీసుల కిరాతక చర్యలు

వరంగల్, ఏప్రిల్ 23

వరంగల్ చౌరాస్తాలోని శివాజీ మిలిటరీ హోటల్‌లో వరంగల్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సాదత్ అలీఖాన్, శ్రీ నర్సింహారెడ్డిలు ఏప్రిల్ 22 న ప్రవేశించారు.

కార్మికులైన శ్రీ మహ్మద్ ఆసా, ఎన్. లక్ష్మయ్య, దివ్యపతి, ఎ, బుల్లయ్య, మురళీలను పోలీసు ఇన్‌స్పెక్టరు తీవ్రంగా కొట్టారు. కారణం తెలియదు, కార్మికులకు తీవ్రంగా గాయాలు తగిలాయి. నగరంలో ప్రశాంతత నెలకొన్నాక యీ సంఘటన జరిగింది. స్థానిక హోటల్ యజమానుల సంఘం. తెలంగాణా ప్రజాసమితి పోలీసుల కిరాతక చర్యలను ఒక ప్రకటనలో ఖండించారు.

ప్రధాని ఆహ్వానానికి మార్క్సిస్టు నాయకుని తిరస్కృతి

హైదరాబాద్, ఏప్రిల్ 23

కాంగ్రెసు అధివేశనవర్గం మంతనాలు, ప్రభుత్వ స్థాయిలో సంప్రదింపులు పూర్తి అయి, ఎనిమిది అంశాల ప్రణాళిక ప్రకటించిన అనంతరం తనను "ప్రధాని ఆహ్వానించడంలో అర్థంలేదని, కనుక తాను ఢిల్లీ వెళ్ళబోవడం లేదు రాష్ట్రీయ జనసభ మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ బి. నరసింహారెడ్డి నేడు ప్రకటించారు.

ప్రజలలో కొన్ని వర్గాలను అభివృద్ధి నిరోధకులు తప్పుదోవలకు మళ్ళించినా, ప్రస్తుత ఆందోళన ప్రజా ఉద్యమం కాదన్నారు.

మూడు తగాదాలలో ఈ తెలంగాణా సమస్యనుఒక పాచికగా వాడుకుంటున్నారు. ప్రజలసమస్యలు ప్రక్కదార్లకు మళ్ళిస్తున్నారన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను తన పార్టీ బలపరుస్తున్నదని, రాష్ట్రాన్ని రెండుముక్కలుగా చేయడం తెలంగాణ ప్రజలకు, దేశానికి ఎంతో హానికరం అన్నారు. కామిక వర్గం ప్రత్యేక తెలంగాణాను బలపర్చడం లేదనీ, వారంతా సమైక్య ఆంధ్రప్రదేశ్‌నే బలపరుస్తున్నారని పేర్కొన్నారు.

ప్రధాని ప్రకటించిన ఎనిమిది అంశాల ప్రణాళిక ప్రజల సమస్యలను కొన కాంగ్రెసులోని మూడు తగాదాలను పక్కదారిందడానికే ఉద్దేశించబడిందని తేటతెల్లమైందన్నారు.

[illegible] ఎపుడు సరిగ్గా, ఇతరపరిశీలనలు, పోలీసుప్రాజెక్టు సత్వర నిర్మాణం కావాలని తెలంగాణా ప్రజలు కోరుతున్నారని ప్రకటనలో శ్రీ నరసింహారెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణా సమస్యలకు పరిష్కారం ప్రస్తుత నాయకత్వానికి, ప్రస్తుత పద్ధతులకు స్వస్తి చెప్పడమే నన్నాడు.

రాష్ట్రాంగ, చట్టబద్ధమైన హామీలు తెలంగాణా ప్రజల సమస్యలను పరిష్కరించగలవని తాము భావించడంలేదని శ్రీ మోటూరు హనుమంతరావు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రత్యేక తెలంగాణా వాదులను ప్రజలు ఏకాకులుగా చేయగలరనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడలో 23 వ తేదీ అత్యధికి ఉష్ణోగ్రత 101.01ఫారన్‌హీట్ డిగ్రీలు.

మరో జ్యోతిష్యం

భారతదేశం త్వరలో ఆహార స్వయం సమృద్ధి సాధిస్తుంది. — వార్త

—By agreement With Sankar's Weekly

తెలంగాణా మిగులు నిధుల సమస్య

సుప్రీం కోర్టు జడ్జి అధ్యక్షతన కమిటీనియామకం

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 23

తెలంగాణా మిగులు నిధులు లెక్క తేల్చేందుకు సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ వి. భార్గవ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం నలుగురు సభ్యులతో కమిటీని నియమించింది.

తెలంగాణాప్రాంత అభివృద్ధికై ఖర్చు చేయవలసివున్న మిగులు నిధులను కమిటీ నిర్ణయిస్తుంది.

కమిటీలో యితర సభ్యులు ప్రొఫెసర్ మునుల్‌బెహరిమాదుర్ (ఆనియన్ ఇన్‌స్టిట్యూట్ అవ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్) శ్రీ హరిభూషణ్ థార్ (అడిషనల్ డిప్యూటీ కంట్రోలర్, ఆడిటర్ జనరల్). శ్రీ టి. యన్. కృష్ణస్వామి కమిటీ కార్యదర్శిగా వుంటారు.

తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధికర కార్యక్రమాలను చేపట్టేందుకు, ఉద్యోగ అవకాశాలు కలుగచేసేందుకు ప్రభుత్వం తీసుకోబోయే నిర్దిష్ట చర్యలలో ఉన్నతాధికార కమిటీ ఏర్పాటు ఒక భాగం.

కేంద్ర మంత్రిత్వశాఖ విడుదలచేసిన ప్రకటన ప్రకారం ఉన్నతాధికార కమిటీ తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన మిగులునిధులు, ఆ ప్రాంత అభివృద్ధి, వేతన క్రమాలకు వినియోగపరిచే విషయమయి జరిగిన పెద్దమనుషుల ఒప్పందాన్ని పరిశీలిస్తుంది.

1-11-1956 నుండి 31-3-1968 వరకు మిగులు నిధుల అంచనా లేదాలను, అంద నాలకు విరుద్ధంగా వచ్చిన వివేదికలను కమిటి పరిశీలిస్తుంది. 1968 మార్చి 31 నాటివరకు తెలంగాణా అభివృద్ధి కొరకు వ్యయపరచవలసివున్న మొత్తాన్ని కమిటీ నిర్ణయిస్తుంది.

భవిష్యత్తులో వేటిపై ఆధారపడి తెలంగాణా మిగులు నిధులు నిర్ణయించవలసిందీ తెలియచేస్తూ కమిటీ కొన్ని సూత్రాలను రూపొందిస్తుంది.

కమిటీ మే '31'వ తేదీ నాటికి తన నివేదికను సమర్పిస్తుంది.

గండక్‌లో పడవ మునిగి 60 మంది మరణం

భాగల్పూర్(బీహార్), ఏప్రిల్ 23

నిన్న గండక్‌లో ఒకనది దాటుతున్న 60 మంది కార్మికులు మరణించి వుంటారని భయపడుతున్నారు. రుమారియా ఘాట్ వంతెన ప్రాంతంలో, నదిమధ్యలో, పడవ ప్రయాణంచేస్తున్న సమయంలో బోటుమునిగిపోయింది. ఇక్కడకు 50 మైళ్ళ దూరంలో ఈ ప్రమాదం జరిగింది.

ఈ కార్మికులు ఘాట్ వంతెనను నిర్మిస్తున్నారు. వీరు తమ ఇళ్ళకు వస్తూండగా ఈ ప్రమాదం జరిగింది.

"అసమానతల నిర్మూలనకు వేర్పాటు మార్గం కాదు"

బోధ్ అఖిలపక్ష సదస్సులో డాక్టర్ గౌడ్ ప్రసంగం

హైదరాబాదు, ఏప్రిల్ 23

ప్రాంతీయ అసమానతల తొలగింపుకు, వెనుకబడిన ప్రాంతాలు విడిపోయి, ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పడడం మార్గంకాదని బోధ్‌లో నిన్నజరిగినరాష్ట్ర సమైక్యతాసదస్సులో మాట్లాడుతూ కమ్యూనిస్టు నాయకులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ హెచ్చరించారు.

గుత్తిసంస్థల పెరుగుదల, ప్రాంతీయ అసమానతల అభివృద్ధి అవిభారత స్వభావం కలవి. వీటిని అఖిల భారత స్థాయిలోనే పరిష్కరించవలసిన అవశ్యకత వుంది వెనుకబడిన ప్రాంతాలు వేరుపడి పోవటం. అటువంటి ప్రాంతాలను ప్రత్యేకరాష్ట్రాలుగా ఏర్పరచడం వాటి దరిద్రతను వాటికి పరిచిపెట్టడం మాత్రమే కాగలదని డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ అన్నారు.

ఆదిలాబాదుజిల్లా బోథ్‌లో ఏప్రిల్ 22 న కాంగ్రెస్, కమ్యూనిస్టు ఇండిపెండెంట్లు ఏర్పాటుచేసిన సమావేశంలోగౌడ్ పై విధంగా అన్నారు. సదస్సుకు బోథ్ సర్పంచ్ శ్రీ అందారావు (కాం) అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు సంబంధించిన వర్షాలను వివరిస్తూ వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణా విదర్భలలోని అభివృద్ధిపరచి ఆంధ్రప్రదేశ్ ఐక్యతను దుంపుకు గొనిపోవడానికి తెలంగాణా రక్షణలు రూపొందించబడినట్లు గౌడ్ చెప్పారు. రక్షణలు ఉల్లంఘించబడ్డాయనే కారణంతో, రాష్ట్రాన్ని ముక్కచెక్కలు చేయడం సరియైన పద్ధతికాదు. రక్షణలను ఉల్లంఘించిన వారిని, వాటిని భారత చెయ్యని వారిని శిక్షించవలసివుంది అంతేకాని ఐక్యరాష్ట్రాన్ని కాని, ఐక్యతెలుగు ప్రజలను శిక్షించరాదు అని రాజబహదూర్‌గౌడ్ అన్నారు

తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధిపరచి ఉద్యోగ కల్పన చెయ్యవలసిన అవశ్యకత కలదనీ, కాని వెనుకబడిన ప్రాంతాలు ప్రత్యేక రాష్ట్రాలుగా యీపాంతాలవడంవల్ల వెనుకబాటుతనంకొనసాగుతుందనీ, అందుకు కారణం తగిన సవరణలు లభించక పోవటమేనని అధ్యక్షోపన్యాసంలో శ్రీ అందారావు చెప్పారు.

విద్యార్థులు అప్పుడాలు ఎట్టించ ఇద్దారను

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్ర సమైక్యత పరిరక్షించండి

శ్రీశైలంలో శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 23

బ్రిటిష్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడి అశేష త్యాగాలతో నాలుగు కోట్ల తెలుగు ప్రజలుసమైక్యరాష్ట్రం సాధించడం జరిగింది. ఆ సమైక్యతను పరిరక్షించాలని ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులు శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ ఈ నెల 20 వ తేదీన శ్రీశైలంలో జరిగిన ఒక కార్మికుల ప్రదర్శనలో పేర్కొన్నారు.

తొలుత కార్మికులు ప్రదర్శన చేశారు. తెలంగాణా ప్రజలకు ఇచ్చిన రక్షణలను కాంగ్రెసు పాలకులు ఉల్లంఘించారని శ్రీ సత్యనారాయణ నిష్ఠురించారు. అనేక పట్టణాలలో వైశ్యులందిన కాంగ్రెసును వదిలిందాలన్నారు.

వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి రక్షణలు ఒక ప్రత్యామ్నాయ సాధనమని శాసన సభ్యులు శ్రీ పూల సుబ్బయ్య పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో చదువనిషేధాన్ని రద్దు చేయాలని ఆరోపణ కోరారు.

డంకన్ విమానప్రమాద మృతుల తరలింపు

కలకత్తా, ఏప్రిల్ 23

భారత-తూర్పుపాకిస్తాన్ సరిహద్దురక్షణ కేంద్రం పెద్రోబోర్‌వద్దనుండి ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాదంలో మరణించిన 24 మంది మృతులభౌతిక కాయాలు నేటి ఉదయం డంకన్ విమానాశ్రయానికి తీసుకువచ్చారు ఈ ప్రమాదం బుల్నా సమీపంలో జరిగినవిషయం పారాబులను పిడిచేసే

ఇండియన్ ఎయిర్‌లైన్స్ అవరేషన్ డైరెక్టర్ శ్రీ ఆర్. జి. ఎల్వర్దస్ చెక్ పోస్టు వద్దకు వెళ్ళి నేటి ఉదయం మృతుల భౌతిక కాయాలను స్వీకరించారు. ధాకాలోని భారత డిప్యూటీ హైకమిషనరు ప్రమాదస్థలం నుండి వారి భౌతిక కాయాలను గస్తీ కేంద్రం వద్దకు తెచ్చారు.

భౌతిక కాయాలను ఎయిర్‌లైన్స్‌వారు ఎంబాల్ట్ బ్రిక్కులలో తీసువచ్చారు.

పాక్ సైనిక అధ్యక్షుడు యాహ్యాఖాన్ భారత ప్రధానికి సంతాపసందేశం పంపారు.

మృతులెందినవారిని గుర్తించేందుకు వారి బంధువులను తీసుకువచ్చేందుకై ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం నేడిక్కడినుండి డంకన్ నుండి ఎల్చార్ వెళ్ళింది.

ఆరవ పేజీలో మరికొన్ని వార్తలు

వియత్నాంనుండి అమెరికా సైన్యాల విరమణకు డిమాండ్

అలీన దేశాలను సమీకరించాలని ప్రధానికి జాతీయ శాంతి సంఘం వినతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

వియత్నాంనుండి అమెరికా సైన్యాలను ఉపసంహరించుకోవాలనే డిమాండ్‌పై ఇతర దేశాల ప్రభుత్వాలను, ప్రత్యేకంగా అలీనదేశాలను భారత్ సమీకరించాలని జాతీయ శాంతి సంఘం పక్షాన ఒక ప్రతినిధివర్గం నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నది.

దక్షిణ వియత్నాంలో ఐదింట నాల్గు వంతుల భాగాన్ని తమ ప్రత్యక్ష పాలనక్రింద వుంచుకున్న వియత్నాంగుకు, భారత్‌లో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అనుమతియివ్వాలనితీర్మానతిపాదించిన వర్గంకోరింది

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఎన్. ఎస్. ముల్లా కె. డి. మాలవ్యా, జి. ఎస్. మురాపార్, దినాస్ దమన్‌లాల్, కె. ఆర్. గణేష్, చంద్రజిత్ యాదవ్ వున్నారు.

పారిస్ శాంతి చర్చలపై జాతీయ శాంతి సంఘం అభిప్రాయాలను ఈ ప్రతినిధివర్గం ప్రధానికి తెలియచేసింది. ఈ చర్చల్లో అమెరికా ప్రతినిధి అనుసరించిన్న మొండి వైఖరివల్ల యింతవరకూ చర్చలు ఫలప్రదం కాలేదని వీరు తెలిపారు.

గత మార్చి 26 నుండి 27 వరకుజాతీయ శాంతి సంఘం సమావేశమై చేసిన తీర్మానాలను పెంకాంగ్ రూంలో ప్రధానికి సమర్పించారు.

ఉ. కొరియా ప్రాంతంలో అమెరికా నౌకాదళాల మోహరింపు

సోవియట్ ఆందోళన

వాషింగ్టన్, ఏప్రిల్ 22

అమెరికా గూఢచారి విమానాల కార్యకలాపాలకు రక్షణ కల్పించేందుకు ఉ. కొరియా ప్రాంతంలో పెద్ద సంఖ్యలో అమెరికా నౌకాదళాల మోహరింపువల్ల సోవియట్ యూనియన్ తనఆందోళనను వ్యక్తపరిచింది.

సోవియట్ పౌరాణికులు మాస్కోలోను, వాషింగ్టన్‌లోను తమ అభిప్రాయాలను తెలియచేసినట్లు అమెరికా విదేశాంగ కార్యాలయం ప్రకటించింది. సోవియట్ విదేశాంగ శాఖ ఉప మంత్రిని కలుసుకున్న మాస్కోలోని అమెరికా రాయబారి సోవియట్ తన నిరసనను తెలియచేసినట్లు [illegible] గ్రేస్‌లోని సోవియట్ [illegible] ఫ్రీడిన్. పీడేశాంగ [illegible] సమర్పించారు.

లారీ ప్రమాదంలో ఇరువురి మరణం

గుడివాడ - పామర్రు రోడ్డులో దుర్ఘటన

మచిలీపట్నం ఏప్రిల్ 22

గత ఆదివారం నాడు గుడివాడ – పామర్రు రోడ్డు మీద గాంధీపురం వద్ద జరిగినలారీ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు మరో 4 గురు గాయపడ్డారు

భీమవరం నుండి వస్తున్న యీ లారీ ఒక మైలు రాయికి గుద్దుకొని తరువాత ఒక తాడి చెట్టుకు ఢీ కొట్టి ప్రక్కనున్న కాలువలో పడిపోయింది లారీ డ్రయివరును అరెస్టుచేశారు

నంబూద్రిపాద్‌పై నాగిరెడ్డి విమర్శ

కాలికట్ ఏప్రిల్ 21

దేశంలో అత్యంత అభివృద్ధి నిరోధక శక్తి కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అని ఆంధ్ర ఉగ్రవాద నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి అన్నారు

శ్రీ నంబూద్రిపాద్ సమస్యను వక్రతోవ పట్టించడంలో అగ్రగణ్యుడనిఅందూ రాష్ట్రంలో క్లిష్టమైనసమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో కేంద్రంతో ఎత్తేదాల పేరుతో ప్రజలదృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తున్నాడని శ్రీ నాగిరెడ్డి విమర్శించారు

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నంబూద్రిపాద్ కేంద్ర వ్యతిరేక పోరాటం లేని దేవుడి ప్రార్థించడమే అని శ్రీ నాగిరెడ్డి అన్నారు అదొక భ్రమ మోసం ఈ విధంగా కొనసాగిందగలదని అనుకుంటే ఆయన దేశంలో అందరి కన్న అభివృద్ధి నిరోధకుడు అన్నమాట అని శ్రీరెడ్డి పేర్కొన్నారు

సమీప భవిష్యత్తులో జాతీయ విముక్తి ఉద్యమం రూపొందుతుంది తాను దాని నడుంలేదని శ్రీ నాగిరెడ్డి అన్నారు గ్రామీణ ప్రజాపాలన ప్రజాయుద్ధం ద్వారా ఏర్పడుతుందని యిందుకు అనువుగా దేశమంతా రైతులు తిరుగుబాటు జరగాలని అన్నారు ఇందుకొరకు వారిని చైతన్యవంతులను చేయాలి అని అన్నాడు

దేశంలో అనేక ఉగ్రవాద గ్రూపులు వున్నాయని ఆయన అంగీకరించారు దేశంలో ప్రజా యుద్ధాన్ని ర్వహించాలని అందరూ అంగీకరిస్తున్నారు అయితే కార్యక్రమాలకు సంబంధించి వారిలో విభేదాలున్నాయి

కేరళలో ఎల్‌డిఎఫ్ తెలెన్సిరి శ్రీకాకుళం నక్సలబరీలో అటువంటి కార్యక్రమాల అమలుకు ప్రయత్నించడం జరిగింది త్వరలో అటువంటి పోరాటాలు ఉత్తరప్రదేశ్ బీహార్ లో జరగవచ్చును ఈ ఆందోళనలతో వివిధ గ్రూపులఅనుభవం సిద్ధాంతాలపై చర్చలు ఉగ్రవాదులలో విజ్ఞమైన ఐక్యతకు దారితీస్తాయని శ్రీ నాగిరెడ్డి అన్నారు

తెలంగాణా సమస్య పరిష్కారానికి తాను ఏమూడన చేయనని ఆయన అన్నారు

బొంబాయి ఏప్రిల్ 23

కొయ్యూపద్ద ఎన్న భూమి మూడుపార్లు కంపించినట్లు రికార్డు చేయబడింది

భూకంపనవలన అన్ని ప్రాణనష్టం ఏమీ జరగలేదని పోలీసులు తెలియచేశారు

బాధాతప్తుల ఆశాజ్యోతి "లెనిన్"

ఢిల్లీ జయంతి సభలో ఎలుపురి నివాళులు

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

అక్టోబరు సోషలిస్టు ఎవన్ నాయకుడు లెనిన్‌ను అనేకమంది రాజకీయవేత్తలు నేడు నివాళులు సమర్పించారు

లెనిన్ 99వ జయంతి సందర్భంగా భారత సోవియట్ సాంస్కృతిక సంఘ ఢిల్లీశాఖ ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన మేజర్ జనరల్ యస్ యస్ పాఠి ప్రసంగిస్తూ క్రమశిక్షణాయుతమైన మొదటి పార్టీని మొదటి సోషలిస్టు దేశాన్ని నిర్మించిన మహా నాయకుడు లెనిన్ అని అన్నారు

సామ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు లెనిన్ భావాలు ప్రోత్సాహం మిచ్చాయని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి కార్యదర్శి శ్రీ యస్ కె కృష్ణన్ అన్నారు సోషలిజం న్యాయం కొరకు పోరాడేందుకు లెనిన్ సిద్ధాంతాలు లక్షలాదిమంది ప్రజలను సేల్కొలిపాయని అన్నారు

సిద్ధాంతాలు ఏమైనప్పటికీ ప్రజలు లెనిన్‌ను ప్రేమించి ఆయనను అనుసరించారని తరువాత ప్రసంగించిన పార్లమెంటు సభ్యులు శ్రీ కళిదాస్ అన్నారు

లెనిన్ ప్రజల నాయకుడు తరతరాల ప్రజలు బాధామయుల ఆశాజ్యోతిగా లెనిన్‌ను గుర్తించుకుంటారు అని పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్ యన్ ముల్లా అన్నారు

సభలో సోవియట్ రాయబార కార్యాలయ సాంస్కృతిక విభాగ అధిపతి డాక్టర్ దానిలోవ్ పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు హిరేన్ ముఖర్జీ బ్రిజ్ మోహన్‌లుకూడా ప్రసంగించారు

భారత సోవియట్ స్నేహసంబంధాలకు లెనిన్ వారధి వంటివారని వారు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు

బాంబుల ప్రయోగంలో 12 మందికి గాయాలు

కలకత్తా ఏప్రిల్ 23

24 పరగణాల జిల్లాలోని కాస్బా ప్రాంతములో ఒక మార్కెట్‌లో కొన్ని శక్తులు బాంబులు విసిరిన కారణంగా 12 మందిగాయపడ్డారు అందులో 4 గురి పరిస్థితి తీవ్రంగా వుంది

బాంబులు విసిరిన సదర దుష్టులు పారిపోయారు గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు

బెంగాల్‌లో అధికారాన్ని కేంద్రం తీసుకొనాలట!

శ్రీ రాజగోపాలాచారి ఆయాచిత సలహా

మద్రాసు ఏప్రిల్ 23

పశ్చిమ బెంగాల్‌లో అధికారాన్ని కేంద్రం తీసుకోవాలని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి నేడు ఉచితంగా కేంద్ర ప్రభుత్వానికి సలహా యిచ్చారు

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సవాళ్లను ఎదుర్కొంటూ అధికారాన్ని హస్తగతం చేసుకోవడం మిగతా ప్రత్యామ్నాయ మార్గం ఏమీ లేదని శ్రీ రాజగోపాలాచారి ఎలా అన్నారు

రాజ్యాంగం ప్రకారం న్యాయ శాస్త్ర ప్రకారం తాత్కాలం చేయటం అనవసరమని స్వతంత్రపార్టీ వారసత్వక స్వరాజ్యలో రాష్ట్రాలు శ్రీ రాజగోపాలాచారి అన్నారు సంపన్న న్యాయ పరిశీలనపై ఆధారపడకుండా కేంద్ర మంత్రివర్గం నిర్ణయం చేయాలని పేర్కొన్నారు

హరిజనులకు ఇంకా ఇతర వెనుకబడిన తులలకు సీట్లు రిజర్వు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రతిపాదిత అధికారంలో వున్న ఎర్గా ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ బ్లాక్ పిల్లను సంపాదించుకునేందుకు ఇదొక రం అని శ్రీ రాజగోపాలాచారి పేర్కొన్నారు

రాజకీయాలనుండి గోపాలన్ నిష్క్రమణ

అనారోగ్యం ఫలితంగా

కలకత్తా ఏప్రిల్ 22

అనారోగ్య కారణా వలన రాజకీయాల నుండి తప్పుకోవలసిందిగా పార్లమెంటులో మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎకె గోపాలన్‌ను ఆయన పార్టీ కోరవచ్చునని తెలుస్తోంది

గత వారంలో జరిగిన మార్క్సిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన శ్రీ ఎకె గోపాలన్ గుండెపోటుతో అస్పత్రిలో చేరాడు బాలాకాలం విశ్రాంతి తీసుకోవలసిందిగా డాక్టర్లు సలహా యిచ్చారు

ఆయన అరోగ్యం క్షీణిస్తున్నందున రాజకీయాల నుండి తప్పుకోవలసిందిగా అభ్యర్థించాలని నిర్ణయించినట్లు మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలోని విశ్వసనీయ వర్గాలు తెలియచేశాయి తూర్పు జర్మనీలో వున్నప్పుడు అక్కడ డాక్టర్లు శ్రీ గోపాలన్‌ను పరీక్షించి పూర్తి విశ్రాంతి తీసుకోవలసిందిగా సలహాయిచ్చారు అయితే డాక్టర్ల సలహాను త్రోసిపుచ్చి ఆయన రాజకీయ ప్రచారాలలో పాల్గొన్నారు

కేరళ మార్క్సిస్టుపార్టీ మహాసభ సందర్భంగా కూడా రాష్ట్ర పార్టీ కార్యదర్శి పదవి నుండి విరమించుకోవలసిందిగా చేసిన అభ్యర్థన ఉగ్రవాదుల ప్రమాద భయంతో ఆయన నిరాకరించారు

ఒకటి రెండు రోజులలో జిల్లావెల్లింగ్టన్ ఆస్పత్రిలో శ్రీ గోపాలన్ చేరుతారని తెలుస్తుంది ఆయన అక్కడ ఒక నెల రోజులపాటు వుంటారని తరువాత విశ్రాంతి కొరకు అక్కడ నుండి కేరళలోని కోవలం కాని తర్కాలకాని వెళతారు

గౌడ్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

వారు ఆందోళనను ఎరమించ వలసింది వారికి నచ్చజెప్పాలని శ్రీమతి బ్రిజ్ రాణి గౌడ్ ప్రసంగిస్తూ చెప్పారు

తల్లిదండ్రులు కలుగ జేసుకుని విద్యార్థులు యిక ఎంతమాత్రం బాధలకు లోనుగాకుండా తర్యలు తీసుకోవాలని పరీక్షల తరుణంలో విద్యార్థుల చదువులకు యిక ఎంతమాత్రం నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఉద్బోధించారు

తెలంగాణా సమస్య పరిష్కారానికి రాజకీయ పైదీలను విడుదల చెయ్యాలని ప్రజా సౌండ్ టేబుల్ సభ జరపాలని బోర్డ్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ శంకర్‌రావు డిమాండు చేశారు

అరెస్టులను నిరసిస్తూ సమగ్ర జరిపాలని ఆదివాసులు విషయంలో ముఖ్య కుట్రలు చేసిన వున్నాయని చెప్పారు

అదిలాబాదులో

ఏప్రిల్ 20 న అదిలాబాదులో ఎరక్సు జరిగింది శ్రీ కె రామకిష్టయ్య ఎం ఎల్ ఎ (కమ్యూనిస్టు) అధ్యక్షత వహించారు

శ్రీ యుతులు డాక్టర్ జబహదూర్ గౌడ్ శ్రీమతి బ్రిజ్ రాణి గౌడ్ రామచందర్‌రావు విద్యార్థి నాయకులు శంకర్‌చంద్ర చంద్రకాంత్ డాక్టర్‌కాంత్ చాల్ మునిసిపల్ చైర్మన్ (కమ్యూ) సదస్సులో ప్రసంగించారు కాంగ్రెసు నాయకులు శ్రీ అనిఫ్ ఖాన్ అడ్వొకేట్ శ్రీ ఖురేషీ వామనరావు మోహనరెడ్డి డాక్టరు వైద్య కొందరు విద్యార్థులు ఎదమ్రుకు హాజరయ్యారు

భూపాల్‌పూర్‌లో

శ్రీ గౌడ్ ఈ నెల 21 న భూపాల్‌పూర్‌లో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సభలో మాట్లాడారు కాంగ్రెస్ దుష్టపాలనవల్ల గుత్త పెట్టుబడిదారులు ప్రాంతీయ అసమానతలు నిరుద్యోగం పెరిగిపోయాయని అన్నారు ఈ దుష్ట పాలనను తొలగించి బెంగాల్ మార్గదర్శకంగావున్నదని అన్నారు అభివృద్ధి నిరోధకులు ప్రాంతీయ తత్వాలను పురికొల్పి ప్రయత్నంలో వున్నారు ఇటువంటి దళలో న్యాయం కొరకు ప్రాంతీయ అసమానతల నిర్మూలన కొరకు వామపక్షాలతోపాటు పోరాటాలను వ్యతిరేకించడంలో ప్రజలను ఐక్య పరచడం మున్నగు ప్రయత్నాల్లో కమ్యూనిస్టులు శ్రమజీవుల సంక్షేమం కొరకు ఎతిన బూనినవారు సోషలిజాన్ని స్థాపించేందుకు నిమగ్నమై వుండాలని ఆయన అన్నారు

నిర్మల్‌లో

ఆదేరోజు శ్రీ గౌడ్ నిర్మల్‌లోని నటరాజ స్పిన్నింగ్‌మిల్లు వర్కర్ల సమావేశంలో ప్రసంగించారు ఆ సమావేశంలో కార్మిక వర్గం అభివృద్ధికి దోహదంచేసే బహుప్రాంతాల ఐక్యత బహుభాషల ఐక్యతను కాపాడాలని రాష్ట్రసమైక్యతా రక్షణకూ ప్రజాస్వామ్య ఉద్యమాల ఐక్యత పటిష్టతకు ఇది అవసరమని అన్నారు

వనరుల సేకరణపై పన్నుల విధింపు తగదని శ్రీ కొఠారీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

వనరుల సేకరణలపై నుంకం విధించడం వలనవల్ల జాతియొక్క పొదుపరితనం పెరగకుండా తరిగిపోతుందని 4 వ ప్రణాళిక ముసాయిదాపై వ్యాఖ్యానిస్తూ భారత వాణిజ్య పరిశ్రమల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ కె సి కొఠారీ చెప్పారు పన్నులవల్ల ఆర్థికవ్యవస్థ ఆదాయాలు తగ్గిపోయాయి అయిన విమర్శించారు ప్రణాళిక ముసాయిదాపై వాణిజ్యసంఘాల ప్రతినిధి విమర్శచేయడం యిదే మొదలు ఈ ముసాయిదాపై చర్చించడానికి వాణిజ్య పరిశ్రమల ఫెడరేషన్ కమిటీ జూలైలోసమావేశమౌతుంది

జాతీయ అభివృద్ధిముందని సమావేశంలో నిల్వలను కేంద్ర రాష్ట్రాల మధ్య ఎలా పంచాలి చేయాలని చర్చించారు గాని కేంద్రానికి ఉపయోగపడేరీతిగా మాత్రం తర్యలు కొనసాగలేదని ఆయన ఎమర్శించారు పబ్లిక్ రంగంలోని పెట్టుబడుల శాతం పెరిగినట్లు ప్రణాళిక కేటాయింపులపై మాట్లాడుతూ శ్రీ కొఠారి చెప్పారు

కార్మికులకు సామాజిక న్యాయం వర్తింపు

కేంద్రమంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ ఏప్రిల్ 3

ఫ్యాక్టరీలు పరిశ్రమలలో పనిచేస్తున్న వారికికూడా సామాజిక న్యాయాన్ని కలుగ చేయకపోతే సంక్షేమరాజ్య లక్ష్యాన్ని చేరుకోవటం కష్టమని కార్మికశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగత్ యా ఆజాద్ అన్నారు

కార్మిక సంక్షేమశాఖలలో పనిచేస్తున్న వారికి ఈ విషయంలో ప్రత్యేకబాధ్యత వుండాలని శ్రీ ఆజాద్ అన్నారు సంక్షేమ రాజ్యం స్థాపించవలయితే ప్రజాసామ్యం మనలేదు అన్నారు

దేశ ఆర్థిక స్థితిలో ప్రధానమైన పాత్ర ఎంచిన ప్రభుత్వరంగం ఉద్యోగులకు మధ్యల సంబంధాలు ప్రైవేటీకరంగ పరిశ్రమల యజమానులకు ఒకఉదాహరణగా వుండాలని అన్నారు

జోర్హాట్‌లో రాష్ట్రపతి

జోర్హాట్ ఏప్రిల్ 22

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఈ రోజు ఉదయం జోర్హాట్‌కు వచ్చారు

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ జోర్హాట్ నవ సాగర్‌లో ఈరోజు సర్కిట్‌హౌస్ కు వెళ్లారు

కేంద్రానికి బెంగాల్ ప్రభుత్వ అభ్యర్థన

కలకత్తా ఏప్రిల్ 22

కలకత్తా నగరంలోకి వచ్చే వస్తువులపైన ఆక్ట్రాయిపన్ను విధించేందుకు కలకత్తా కార్పొరేషన్ కు అనుమతివ్వవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరినట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయకుమార్ ముఖర్జీ నేడిక్కడ తెలియచేశారు

కలకత్తా అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం చేయాలని రాష్ట్రప్రభుత్వంచేసిన సూచనను కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు పశ్చిమ బెంగాల్ అభివృద్ధి ప్రధానంగా కలకత్తా అభివృద్ధిపై ఆధారపడివున్నదని అన్నారు

ఐక్య సంఘటన సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కలకత్తా కార్పొరేషన్ ఎన్నికల్లో ఐక్యసంఘటన గెలుపొందితే అవసరమయిన సహాయాన్ని చేయవలసిందిగా కేంద్రాన్ని కోరుతుందని ముఖర్జీ అన్నారు

మే 11 వ తేదీన జరగనున్న కలకత్తా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెసు ఓడించవలసిందిగా పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటన పౌరులకు జ్ఞప్తి చేసింది

కాంగ్రెసువారీ 40 సంవత్సరాల పాలనలో కార్పొరేషన్ ఆర్థిక లంబగాండితనం బందు పీతితో కేంద్రమయిందని ఐక్య సంఘటన నాయకులు నేడు విరుచుకుపడ్డారు సంయుక్త ప్రకటన పేర్కొన్నారు

ఐక్యసంఘటన మొత్తం 100 సీట్లకు తన అభ్యర్థులను నిలబెట్టింది అభ్యర్థులజాబితాను యీ రోజు ఎరుదల చేశారు

కేరళ ముఖ్యమంత్రి పత్రికా గోష్ఠి

పి ఎస్ పి అభిప్రాయ మార్పుతో తనకు సంబంధం లేదని

తిరువనంతపురం ఏప్రిల్ 23

కేరళ మంత్రులపై చేయబడిన అవినీతి ఆరోపణలకు ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నాయని ముఖ్యమంత్రి భావించినట్లయితే విచారణ జరిపించవచ్చునని సమన్వయ కమిటీ నిర్ణయించిందనీ నిర్ణయంలో కేరళ యస్ యస్ పి కూడా భాగస్వామి పార్టీ అని కేరళ యస్ యస్ పి తన అభిప్రాయాలు మార్చుకుంటే అందుకు తానుబాధ్యుడనుకానని ఇ ఎం ఎస్ చెప్పారు నిమాన్నాశయంలో పత్రికలవారి ప్రశ్నలకు ఆయన పైసమాధానం యిచ్చారు

ఫరీదాబాద్‌లో కాంగ్రెసు మహాసభకు సౌకర్యాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

ఫరీదాబాద్‌లో జరుగనున్న అఖిల భారత కాంగ్రెసు కమిటీ సభలకు పెరీ కమ్యూనికేషన్ సౌకర్యాలు కలుగ జేయడానికి తంతి తపాలా శాఖ చురుకుగా సన్నాహాలుచేస్తోంది

వివిధ నగరాలను కలుపుతూ సెంట్రింటర్ టెలెక్స్ లైన్లతో ఒక తాత్కాలిక కార్యాలయములో త్వరలో ప్రారంభింపబడనున్నది

ఫరీదాబాద్‌లో టంక్ కాల్ సర్వీసులు 250 టెలిఫోన్ సౌకర్యాలు కల్పించబడతాయి

ఒక అత్త టెలిఫోన్ డైరెక్టరీని ప్రచురిస్తారు

బొంబాయి కలకత్తా చండీగఢ్ జలంధర్ మద్రాసు న్యూఢిల్లీలను కలుపుతూ టెలిప్రింటర్ లైన్లు ఏర్పాటు చేయబడతాయి

పంజాబ్ శాసనసభ నుండి కాంగ్రెసు గైరు హాజరు

చండీఘర్ ఏప్రిల్ 22

శాసనమండలిని రద్దు చేయాలని శాసనసభలో ప్రభుత్వం తెచ్చే తీర్మానానికి వ్యతిరేకంగా రాష్ట్ర శాసనసభా కాంగ్రెసువార్టీ సభనుండి గైరుహాజరు కావాలని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ శాసన సభా పార్టీల సంయుక్త సమావేశంలో నేటి సాయంత్రం నిర్ణయించ బడింది

ఈ మేరకు కాంగ్రెసు శాసనసభ పార్టీ ఎమ్ శాసన సభ్యులందరికీ నోటీసులు జారీ చేస్తారు

ప్రభుత్వంయొక్క ఎజాయితీని నిర్ణయించేందుకు తాము నిర్ణయం తీసుకున్నట్లు ఎ సి సి కార్యదర్శి హన్స్‌రాజ్‌శర్మ పత్రికలవారికి చెప్పారు

తాము వ్యతిరేకించినప్పటికీ ప్రభుత్వానికి తమ తీర్మానం నెగ్గించుకోవడానికి చాలినంత బలం వున్నదని అయితే కాంగ్రెసుపార్టీ చేతులు ముడుచుకు కూర్చోదని ఆయన చెప్పారు

1972 నాటికి కాంగ్రెస్ ఓటమిత్యం

ఎ ఐ సి సి సభ్యుని అంచనా

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

1972 నాటికి కేంద్రంలో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోయే అవకాశాలున్నాయనీ కోల్పోతుందనడం నమ్మశక్యం కాని విషయమని ఎ ఐ సి సి రాజకీయ ఆర్థికసాంఘిక ఎత్తుగడలు ఉపసంహరించుకోవడం శ్రీ ఎన్ ఎల్ మిశ్రా పేర్కొన్నారు

రాజకీయ ఎత్తుగడలు అనే వివరాలు సమర్పించిన నివేదికలో 1962 లో 75 శాతం వున్న కాంగ్రెస్ బలం 1967లో 54 శాతానికి పడిపోయిందని ఆయన ఎత్తిచూపారు

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితి

భద్రతా సంఘానికి ఊథాంట్ హెచ్చరిక

ఐరాస ఏప్రిల్ 22

సూయజ్ కాల్వ పొడవునా యుద్ధ పరిస్థితి కొనసాగుతోందని నేడు భద్రతా సంఘానికి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ హెచ్చరిక చేశారు

హూయజ్ రంగంలో భద్రతాసమితి చర్యల వలన ఏ మాత్రం ప్రయోజనం లేకుండాపోయిందని ఆయన తెలియజేశారు

ఇజ్రాయిల్ ఈజిప్టు వైన్యాధ్యక్ష ప్రతిరోజూ ఘర్షణలు జరుగుతున్న దృష్ట్యా ఊథాంట్ యీ నిర్ణయం తీసుకున్నారు

జోర్డాన్‌పై ఇజ్రాయిల్ నేడు జరిపిన విమాన దాడులలో రాత్రిపూటతోసహా టాంకులు భారీ పిరంగులు వినియోగించినట్లు తెలియజేశారు

ఇటీవలజరిగిన కాల్పులకు అమెరికా ఆశ్చర్యాన్ని వెల్లడించినట్లు అయితే యీ కాల్పుల్లో ఎవరు దనిపోకపోవడం అదృష్టమని ఐ రా స ప్రతినిధి చెప్పారు

యుద్ధ విరమణ ఒప్పందం ఉల్లంఘనలకు తక్షణం స్వస్తి చెప్ప వలసిందిగా అమెరికా నేడు విజ్ఞప్తి చేసింది

ఇజ్రాయిల్ విమానాలు నేటి ఉదయం జోర్డాన్‌లోని వివిధ ప్రాంతాలపై రెండుసార్లు దాడులు జరిపినట్లు జోర్డాన్ సైనిక ప్రతినిధి ప్రకటించారు

అల్‌మజార్ ప్రాంతం కరాఘన్ ఎడిమా ప్రాంతం ఉత్తర ప్రాంతంలోని ఇర్‌బిద్ పట్టణ సమీప ప్రాంతాలపైనా ఇజ్రాయిల్ విమానాలు దాడులు జరిపాయి

అర్‌మజార్ ప్రాంతంలో నలుగురు సైనికులు దనిపోయారు 18 మంది గాయపడ్డారు ఇర్‌బిద్ అస్టపినా ప్రాంతాలలో ముగ్గురు సైనికులు దనిపోయారు ఒక సైనికుడితో సహా అనుగురు గాయపడ్డారు

దక్షిణ జోర్డాన్‌లోని రాడార్ రక్షణ స్థావరంపై యిజ్రాయిల్ యుద్ధ విమానాలు నేడు దాడులు జరిపినట్లు యిజ్రాయిల్ సైనిక ప్రతినిధి తెలియజేశారు ఒకఇజ్రాయిల్ విమానం కూల్చి వేయబడింది ఒక పైలట్ దనిపోయాడు జోర్డాన్‌లో 28 మైళ్ళ లోపలయీ దాడి జరిగినట్లు రెండు రాడార్ కేంద్రాలుధ్వంసమైనట్లుకూడా తెలియజేశారు

ఈ దాడివల్ల ఇజ్రాయిల్ జరిపే విమాన దాడులను గురించి కొన్ని వారాల వరకు తమకేమీ తెలియదని చెప్పారు

వాజర్ స్పష్టీకరణ

ఇజ్రాయిల్‌తో అరబ్బుదేశాలు ప్రత్యక్ష సంప్రతింపులు జరిపే సమస్యలేదని ఐక్య అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నిన్న రాత్రి తెలియజేశారు అదే సమయంలో జోర్డాన్ రాజు యిటీవల నూదించిన సమగ్ర శాంతి పథకాన్ని అమోదించవలసిందిగా ఇజ్రాయిల్‌ప్రభుత్వానికి నాజర్విజ్ఞప్తిచేశారు

ఇజ్రాయిల్ తన విస్తరణ తత్వానికి స్వస్తి చెప్పిన తర్వాతనే మధ్యప్రాచ్యంలో శాంతి బరాస ద్వారా మాత్రమే సాధ్యమౌతుందనీ యీజిప్టు నాయకుడు ఒకయింటర్వ్యూలో చెప్పారు ఆయింటర్వ్యూను టెవ్‌కాధ్యక్షుడు అమెరికాలో పెంపొందించారు

హుసేన్‌రాజు పట్నూత్రాంతి ఎత్తనందుకి ఇజ్రాయిల్ అమోదిస్తే సూయజ్ కాలవను ఇజ్రాయిల్ నౌకల రాకపోకలకు అనుమతిస్తామని నాజర్ అన్నారు ఆ పథకానికి ఇజ్రాయిల్ అంగీకరించకపోతే మధ్యాసియా సమస్యకు శాంతియుత పరిష్కారంలేదనీ కొనసాగుతూనే వుంటుందనీ అన్నారు

తమిళనాడ్ కాంగ్రెస్‌కు నిధుల కొరత

మద్రాసు ఏప్రిల్ 2

తమిళనాడు రాష్ట్ర కాంగ్రెసుకు ఆర్థిక లోటు ఏర్పడింది అధికార డి యం కె పార్టీని వచ్చే మునిసిపల్ ఎన్నికలలో ఎదుర్కోవడానికి కాంగ్రెసుపార్టీ ఆర్థికంగా అశక్తతను కలిగివున్నదని కాంగ్రెసు నాయకులు చెప్పారు ఏప్రిల్ 30 లేదీలలో రాష్ట్రంలోని 84 మున్సిపాలిటీలలో 3 మి సి పాలిటీలకు ఎన్నికలు జరుగుతాయి 1200 అభ్యర్థులకుగాను డి యం కె రు 10 లక్షలు ఖర్చుచేస్తుంది 1500 స్థానాలకు పోటీ చేస్తున్న కాంగ్రెసు ఎట్టి ఎదులను సమకూర్చలేక పోయింది వ్యాపారవర్గాలనుండి నందాలు ప్రోగుచేద్దామనుకున్న కాంగ్రెసుకు చుక్కెదురైంది వ్యాపారవర్గాలన్నీ డి యం కె నే బలపర్చుతున్నాయి

మున్సిపల్ ఎన్నికల పరిణామాలపై కాంగ్రెస్ నమ్మకం పెట్టుకోలేదని తెలుస్తున్నది అయితే డి యం కె పాలనను రుచిచూడక 25 లక్షలమంది డి యం కె నుండి తారి కాంగ్రెసులో చేరవచ్చునని కాంగ్రెసువారు భావిస్తున్నారు 40 పురపాలక సంఘాలు కాంగ్రెసు కైవసం కావచ్చునని భావిస్తున్నారు

కాంగ్రెసు ఒంటరిగా పోటీ చేస్తున్నది డి యం కె యితర పార్టీల సహకారంలో పోటీ చేస్తున్నది మదురై తిరుచ్చి తిరునల్వేలి కన్యాకుమారిలలో డి యం కె ఐక్యసంఘటనసహకారం చేయలేకపోయింది 12 మున్సిపాలిటీలలో మార్క్సిస్టు డి ఎం కె లకు సీట్లపర్దుబాటు విషయమై అభిప్రాయ భేదాలు చెచ్చిన కారణంగా రెండు ఐక్య సంఘటనల రంగంలో ఎదిరాయి మార్క్సిస్టులు ముస్లింలీగ్ ఎస్ ఎస్ ఎ పి ఎస్ సి లతో ఒకరుంటుగా డి యం కె సి పి ఐ స్వతంత్రపార్టీలతో మరో ఎంటగా ఏర్పడింది

డి యం కె తరపున ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అ ని మంత్రివర్గ అనుచరులు ఏరీ శాలాయరు శ్రీ యం జి రామచంద్రన్ ప్రచారం చేస్తున్నారు

జాతీయ సస్పెన్షన్

జెక్ సైనికాధికారి

ప్రాగ్ ఏప్రిల్ 21

జాతీ ఎలిపిలో ఆదివారం ఎమిల్ జాలో కర్నల్‌గా సైనిక వ్యవహారాలను నిర్వహించారాడని ఆయనపై సస్పెన్షన్ ఉత్తరువు జారీ చేసినట్లు మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది జాతీయ తప్పుడు సమాచారం ప్రచారంచేసి రక్షణ మంత్రిత్వశాఖ ఉత్తరువుకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లు తెలియజేసింది

హుసాక్-బ్రెజ్నెవ్ సమావేశం

మాస్కో ఏప్రిల్ 22

జెకోస్లొవేకియా కమ్యూనిస్టుపార్టీ కూతన నాయకుడు గుస్తావ్ హుసాక్ సోవియట్ పార్టీ కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్‌ను నేడిక్కడ కలుసుకుని చర్చలు జరిపారు

ఉన్నతస్థాయి జెక్ ప్రతినిధి వర్గానికి హుసాక్ నాయకత్వం వహించారు

ఈ సంభాషణల్లో జెక్ ప్రధాని ఓల్డ్రిచ్ సెర్నిక్ కూడా పాల్గొన్నారు

వియత్నాంలో రెండుఅమెరికా హెలికాప్టర్లధ్వంసం; 16మందిమృతి

సైగాన్ ఏప్రిల్ 23

సైగాన్‌కు వాయవ్యంగా 35 మైళ్ళ దూరంలో నేడు రెండు అమెరికా హెలికాప్టర్లు ఢీ కొన్నందువల్ల 16 మంది అమెరికా దక్షిణ వియత్నాం సైనికులు దనిపోయినట్లు సైనిక అధికారులు తెలియ చేశారు

ఎన్నో మూడు అమెరికా హెలికాప్టర్లను వియత్నాంగ్ సైనికులు ఎదగొట్టారని పరితంగా ముగ్గురు దనిపోయారని మరో 20 మంది గాయపడ్డారని తెలియ వచ్చింది

ఎన్నికల అధికారి కాశ్మీర్ పయనం

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రతిత్వంపై వచ్చిన ఆరోపణలను పరిశీలించేందుకు ఎలక్షన్ కమిషన్ అధికారి ఒకరు శ్రీనగర్ నేడు వెళుతున్నట్లు కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ పి గోవిందమీనన్ నేడు లోక్ సభకు చెప్పారు రాబోయే ఉపఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని కాంగ్రెసుకు అనుకూలం ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలను నేషనల్ కాన్ఫరెన్సు చైర్మన్ ఫారూక్ అబ్దుల్లా తంతిద్వారా తెలియచేయగా తాము తర్య తైకొన్నట్లు శ్రీ నాథ్ పాయ్ (పి యస్ పి) ప్రశ్నకు సమాధానంగా శ్రీ మీనన్ చెప్పారు

10 రూ. నాణెం విడుదలకు ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయ శాఖ 25 వ వార్షికోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం 10 రూపాయల నాణేలను ముద్రించి విడుదలచేయడానికినిర్ణయించింది

ఆ శాఖలోని సభ్యదేశాలన్నిటిని ఇలాంటి నాణేల ముద్రించవలసిందిగాకోరారు

ఈ నాణేల నమూనాను ప్రభుత్వం యీ వరకే ఆమోదించింది

నాణెం క్రిందిభాగంలో ఫుడ్ అండ్ అని వుంటుంది మధ్యభాగంలో కమలం వుండి కమలాని కిరువైపుల కంకులు వుంటాయి

గాంధీ శతజయంత్యుత్సవాల సందర్భంగా ప్రభుత్వం నాలుగు రకాల నాణేలను ఎదుదల చేస్తున్నది

ఈ నాణేలను అక్టోబరు 2 న ఎదుదల చేస్తారు

రు 10 రు 1 రు 50 20 పైసల నా

నూజివీడు తాలూకాలో భీకర క్షామం

తాలూకా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ప్రదర్శన

నూజివీడు ఆర్ డి ఓ కు మెమోరాండం

నూజివీడు ఏప్రిలు 22

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ఈ నెల 16 వ తేదీన 15 గ్రామాలనుండి 700మంది వ్యవసాయ కార్మికులు రైతులు నూజివీడులో ప్రదర్శన జరిపి తాలూకా కరువు పరిస్థితులపై నూజివీడు ఆర్ డి ఓ కు ఒక మెమోరాండం అందజేశారు.

తాలూకా కరువు పరిస్థితులపై ఆర్ డి ఓ ప్రదర్శకులతో చర్చించి మెమోరాండం రాసి అంశాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి తక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు

మెమోరాండంలో ఈ క్రింది అంశాలు పేర్కొన్నారు

నూజివీడు తాలూకాలో గత 4 సంవత్సరాలుగా కరువు క్షామంగా ఎంటలు ఎండక రైతులు వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆర్థిక దుస్థితికి లోనయ్యారు వరుసగా వచ్చిన కరువులవల్ల పర్యవసానం కోల్పోయి ప్రతుత్తే దుర్భర మైపోయింది ఈ పరిస్థితి యింకా కొనసాగితే ప్రజలలో అశాంతి ప్రబలే అవకాశం గలదు ప్రస్తుతం నిత్యావసర ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నది కిరసనాయిలు దొరుకుటలేదు

గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం కరువు తీవ్రంగా వున్నప్పటికీ కరువు పనులు యింతవరకు ప్రారంభించలేదు వ్యవసాయ కార్మికులు తీవ్ర నిరుద్యోగానికి గురియై పూట వస్త్రులతో కాలం గడుపుతు ఎంతో అనేక గ్రామాలలో మంచినీటి కొరత ఏర్పడింది ఎండి పోయిన బావులు లోతు చేయుటకు ప్రభుత్వ గ్రాంటు యింతవరకు యివ్వలేదు వందయాతీలకు తగిన ఆర్థిక సోమంలేదు అత్యవసర ప్రాతిపదికపై ప్రభుత్వం మంచినీటి సరఫరాకు తగ్గట్టు తీసుకోవాలి

తీవ్రాటక పరిస్థితులకు గురియైన రైతులకు శిస్తుదకాయిలు పూర్తిగా రద్దుచేసి రాబోయే సంవత్సరం వ్యవసాయానికి విత్తనములు ఎరువులు సహాయం చేయాలి అన్ని గ్రామాలలో చాకడిపోలు తెరచి బియ్యం కిలో 78 పైసలకే అమ్మి పని కరువుపనులు వెంటనే ప్రారంభించాలి

బండరు సాగుదార్లపై పాతెస్తు కేసులు రద్దుచేసి వారిహక్కులకు రక్షణ కల్పించాలి

పై కోర్కెలను ఏప్రిల్ నెలాఖరులోగా పరిష్కరించబడని యెడల తీవ్ర ప్రత్యక్ష చర్యలకు పూనుకోవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం

ఈ మెమోరాండాన్ని తాలూకాకమ్యూనిస్టు సమితి వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం సంయుక్తంగా సమర్పించినవి

బహిరంగ సభ

ప్రదర్శనల అనంతరం నూజివీడు పెద్ద బజారు సెంటరులో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దలసాని జగన్నాథరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది ఈ సభలో కృష్ణాజిల్లా రైతు సంఘం అధ్యక్షులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితులు అమలు జరిపినా దేశంలో కరువు కాటకాలు పోలేదని యీ పాలనా వ్యవస్థ తొలగిందకుండా మన సమస్యలు పరిష్కరించబడవని అన్నారు

విజయవాడ పట్టణకమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని ప్రచారంలోపెట్టి విశాలాంధ్ర సమైక్యతకు చిచ్చుపెట్టిన పుతయప్రాంతాలలోని కాంగ్రెసు నాయకుల దుష్టచింతనను దీనవెనుకనున్న అభివృద్ధినిరోధక భూస్వామ్య పెట్టుబడిదారీవర్గం కుట్రలను బహిర్గతంచేసి ఆంధ్ర ప్రజల ఆర్థిక సాంస్కృతికాభివృద్ధికి విశాలాంధ్ర సమైకతే సాధనమని వివరించారు

తర్వాత అధ్యక్షులు జగన్నాథరావు మాట్లాడుతూ తాలూకా కరువు పరిస్థితుల యెడల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజల బాధలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి సమస్య పరిష్కారానికి పూనుకొనని స్థానిక కానసనభ్యుడు ఎం ఆర్ అప్పారావు పాత్రను గురించి విమర్శించటం జరిగింది విశాలాంధ్ర సమైక్యతకు చిచ్చుపెట్టిన కాంగ్రెసు ప్రభుత్వం రాజీనామా యివ్వాలని సభ ఏకగ్రీవముగా తీర్మానించటమైనది

కనుపర్తి ఏరియా రైతుసంఘ సమావేశం

కనపర్తి ఏప్రిల్ 23

విశాఖజిల్లా చింతపల్లి తాలూకా పెదబయలు కారం ఏర్పాటు కనపర్తి ఏరియా రైతుల సమావేశం ఈనెల 15 వ తేదీన ఎంచాయితీ అధ్యక్షులు శ్రీ లోతా చిటుకులయ్య అధ్యక్షతన జరిగింది

తర్వాత శ్రీ జి. సి. కొండయ్య మాట్లాడుతూ ఒకే పార్టీలో "మీరు"మేము అనటం భావ్యంకాదనీ, కాంగ్రెస్‌పార్టీ ఒకటేనని, మనమంతా ఆలోచించవలసిన విషయమనీ, యిదేలో ఆంధ్ర ప్రభుత్వం పీడిస్తున్నట్లు తెలంగాణా ప్రజలు విముక్తి పోరాటం చేస్తున్నట్లు మాట్లాడటం సబబుగాలేదనీ అన్నారు.

ఇన్ని అనర్థాలకు కారణం గత నాలుగు మాసాలనుంచి మనం ఒక పార్టీగా, ఒక సిద్ధాంతం పైన, క్రమశిక్షణతో మెలగక పోవటమే వారు మాట్లాడుతూ ఉండటమేనని అన్నారు.

పార్టీ నంతా, ఒక నిర్ణయం అంటూ లేకపోతే జరిగేది యింతేనని. అందుచేత, ఏదైనా ఒక నిర్ణయం తీసుకొని మనం ముందుకు వెళ్ళాలని అన్నారు.

నిధుల దుర్వినియోగంపై మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా తెలంగాణా నిధులు ఆంధ్రప్రాంతంలో ఖర్చు చేశారంటే నేను నమ్మలేకుండా ఉన్నానని అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణాలో యీ విధంగా నిరుద్యోగం నిర్మూలింపబడుతుందా? ప్రభుత్వోద్యోగులలోని అవినీతి, లంచగొండితనం, తదితర దుర్లక్షణాలు ఉండవా? ఉద్యోగులకు అన్యాయాలు జరగవా? అని ప్రశ్నించారు. ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన చేశారు. కొంతకాలం వేచిచూడటం అవసరం. ఇప్పటికే మన బలహీనతను అవకాశంగా తీసుకొని ప్రతివాదులు ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలని డిమాండుచేస్తున్నారని అన్నారు.

జి. సంజీవరెడ్డి విమర్శ

కాసనసభ్యుడు, రాష్ట్ర ఐ ఎన్. టి. యు. సి. నాయకుడు శ్రీ జి. సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధికారాలను విస్తృతంచేసి, ఉద్యోగాల విషయంలో చట్టబద్ధమైన రక్షణలు కల్పించవలసిందని చెప్పారు. సాధారణంగా గూండాలకు వ్యతిరేకంగా ఉపయోగించే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 151 వ నిబంధనను ప్రత్యేక తెలంగాణా వాదులపై ప్రయోగించి కాంగ్రెసు శాసనసభ్యులను నైతికం అరెస్టు చెయ్యడం శోచనీయ మన్నారు.

ప్రధాని హైద్రాబాద్ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తెలంగాణా పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకూ వివిధరాజకీయ పార్టీల నాయకులతో చర్చలు జరిపేందుకూ మే 1, 2 తేదీల్లో హైద్రాబాదుకు రానున్నారని తెలుస్తోంది.

ప్రధాని హైద్రాబాదు నుండి రాజస్థాన్ దుర్భిక్ష ప్రాంతాల్లో పర్యటనార్థం రాజస్థాన్ వెళ్తారు.

విజయవాడలో రు. 3 వేలు విలువైన బ్రాందీ, విస్కీ పట్టివేత

విజయవాడ, ఏప్రిల్ 22

ఈ రోజున కృష్ణాజిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ టి. వెంకటేశ్వర్లు, ఎ.ఇ.ఎస్, శ్రీ మోనయ్య. నవిన్ స్పెక్టర్లు జి. మాధవ సెట్టి, కె ఆంజనేయులుగార్ల సహాయంతో సుమారు రు. 3000 లు విలువగల 300 బ్రాందీ, విస్కీ, బీరు సీసాలను పట్టుకొన్నారు.

ఈసందర్భంగా మజీ అనే వ్యక్తిని అరెస్టుచేశారు.

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక మహాసభ ప్రారంభం

— నర్సరావుపేటలో

నర్సరావుపేట, ఏప్రిల్ 22

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక మహాసభ నేటి సాయంత్రం 4 గంటలకు స్థానిక నవ్యాంధ్ర ట్యుటోరియల్ కాలేజీలో ప్రారంభమైంది.

జిల్లా నాల్గు చెరగుల నుండి జిల్లా, పురుషులు మొత్తం 200 మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి తెండా ప్రతిష్ఠాపన చేశారు.

మహాసభ అధ్యక్షవర్గంగా శ్రీయుతులు గుమ్మడి దేవదాను, ఎద్దునుబ్బారావు, ఇల్లూరి ఆంజిరెడ్డి వ్యవహరించారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ స్వర్ణ పేట యస్. ఎం. ఎల్. ఎ. ప్రారంభోపన్యాసంచేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించిన ఆందోళనలను వివరించారు బంజరు భూములకు పట్టాల సాధనకు పెదవడ్లపూడి మహాసభ తదుపరి జరిగిన కృషిని వివరించారు.

వ్యవసాయ కార్మిక నాయకులు స్వామి రెడ్డి, కందుకూరి సింగయ్య, యూనారెడ్డి, తుమ్మలపెళ్ళరాఘవయ్య, మెరుగుసాలవున్నయ్య తలతోటి లోకయ్య, ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ నాయకుడు సుధాకర రావుల అకాల మరణానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ మహాసభ సంతాప తీర్మానాలను ఆమోదించింది.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ బొడ్డు కృపానందం కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు.

మహాసభ ఆవరణ రంగురంగు తోరణాలతో, బానర్లతో, వినాదాలతో కూడిన ప్లేకార్డులతో శోభాయమానంగా అలంకరింపబడింది.

సభావేదిక వెనుకభాగాన కర్టెన్‌పై లెనిన్ ఫొటో. సుత్తి - కొడవలి రంగుల్లో అమర్చబడినవి.

దూరప్రాంతాలనుండి బస్సులు, లారీలు, ఇండ్లస్థలాలకు పట్టాలకు సంబంధించిన మహజర్లనుతీసుకొని ప్రతినిధులు విచ్చేశారు.

లెనిన్ శత జయంతి

రాత్రి 8.30 గంటలకు మహానేత లెనిన్ జయంతి సభగా మారింది.

శ్రీయుతులు యల్లమందారెడ్డి, నవ్యాంధ్ర ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యన్. వెంకటేశ్వరరావు మాట్లాడారు.

జిల్లా వ్యవసాయ కార్మిక నాయకుడు శ్రీ వట్టూరి గంగాధరరావు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని ప్రతినిధులంతా లేచి నిలబడి జయజయ ధ్వానాలమధ్య ఆమోదించారు.

విజయవాడ లాడ్జిలో శవం

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఏప్రిల్ 22

విజయవాడలో ఆర్. టి. సి. బస్‌స్టాండ్ వద్ద నున్న ఒక లాడ్జీలో ఒక వ్యక్తిశవాన్ని పోలీసులు స్వాధీన పర్చుకున్నారు. అతనివద్ద నున్న కాగితాలను బట్టి అతడు ఎర్రిపాడు గోదావరిజిల్లా రాజవరంగ్రామస్థుడని. అతని పేరు మహంకాళి రామకోటేశ్వరరావని తెలుస్తున్నది. ఇతడు ఈ నెల 18 నుండి ఆ లాడ్జిలో అగదిలో బసచేస్తున్నాడు.

గదిలోనుండి దుర్వాసనరావడం ప్రక్కగదులలోని వారు పోలీసులకు రిపోర్టుచేశారు.

అతడు తన గ్రామ మునసబుకు వ్రాతద్వారా చెప్పబడుతున్న ఒక ఉత్తరాన్ని కూడా పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.

శవాన్ని పరీక్ష నిమిత్తం ఆసుపత్రికి పంపారు. కేసు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

"పదవుల్లో వుండగా ఉద్ధరించిం దేమిటి?"

శ్రీ చెన్నారెడ్డి ప్రభృతులకు శ్రీ పాగ పుల్లారెడ్డి సూటి ప్రశ్న

హైద్రాబాదు, ఏప్రిల్ 22

ప్రత్యేక తెలంగాణా వాదాన్ని నేను వంటిపిల్లలు చందమామ కావాలని, కోరినట్లున్నదని పోలిస్తే డాక్టర్ చెన్నారెడ్డిగోసహా వలువదు సత్యత కలవరం అవుతాడు. వారంతా పదవుల్లో ఉన్నప్పుడు తెలంగాణా అభివృద్ధి వారికి కనుపడలేదా? అని గద్వాల యువనేత చైర్మన్, వెంకటకి విశాలాంధ్ర కమిటీ కార్యదర్శి అయిన శ్రీ పాగ పుల్లారెడ్డి సూటిగా ప్రశ్నించారు.

నిన్న సాయంకాలం యిక్కడ ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల సదస్సు యీ రోజు సాయంకాలం మళ్ళీ మూడు గంటల నుండి జరిగింది అందులో ఏ కరకర్లూ మినహా మిగతా వారంతా చట్టబద్ధమైన రక్షణలతో విశాలాంధ్రను కొనసాగ నివ్వాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ పుల్లారెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ శ్రీ చెన్నారెడ్డి గారు అధికార మంత్రిగా ఉన్నప్పుడు పోరంపాడు ప్రాజెక్టు కొరకు ఎందుకు పట్టుబట్టలేదు? అప్పుడు ఎవరైనా అడ్డుతగిలివుంటే తెలంగాణా ప్రజలకు వారిని గురించి బయటపెట్టి వుండలేదుకదా అని ప్రశ్నించారు.

ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థను దృష్టిలో ఉంచుకొంటే ప్రత్యేక తెలంగాణా అసాధ్యమని తెలుస్తుందన్నారు.

ఈనాడు ప్రత్యేక తెలంగాణా కోరేవారు 1956 లో కోరారు. యిప్పుడు కోరుతున్నారు. ఇక ముందుకూడా యిదే నినాదంపై ఉంటామంటే అది సాధించి తీరతామంటే అది ఎంతవరకు సాధ్యమో నాకు అర్థం కాలేదన్నారు.

మాజీ మంత్రుల కమిటీ

ఇంతవరకు ఈ అన్యాయాలకు కారణభూతులైన వారైన మంత్రులందరూ (అంటే 1956 నుంచి యీరోజు వరకు మంత్రులుగా ఉన్న అందరూ) కలసి ఒక కమిటీగా ఏర్పడి యీ సమస్యకు పరిష్కారమార్గంకనుగొనాలని సూచించారు.

ప్రధానమంత్రి ప్రకటనలో లోపించినది ఒక్క కాలపరిమితి మాత్రమేనని, కాలపరిమితి నిర్ణయింపమని అంటే బాగుండేదని అన్నారు.

మంత్రివర్గాన్ని పునర్నిర్మాణంచేసి, మరి కొందరికి మంత్రి పదవులిచ్చి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి మొదలైన, వాటిలోను, ఎలక్ట్రిసిటీ బోర్డు మొదలైన సంస్థల అధ్యక్షపదవులను కొన్నిటిని తెలంగాణావారికి ఉంచితే కొంత మానసిక చికిత్స చేసినట్లవుతుందని అన్నారు.

కాబినెట్ స్థాయిలో సదస్సులు జరిపి, ఆ ప్రాంతాల అభివృద్ధికై పథకాలు తయారుచేసి, జిల్లా పరిషత్తుల ద్వారా, ప్రాంతీయ కమిటీకి పంపితే, వాటి వారికి ఒక స్వరూపం యిచ్చి ప్రభుత్వం నిర్మాణ కార్యక్రమం జరుపుతే బాగుంటుందని అన్నారు.

లెనిన్ శతజయంతి సభలు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 22

శ్రామిక వర్గ నాయకుడు సోవియట్ సోషలిస్టుమహా విప్లవ రథ సారథి అయిన లెనిన్ మహోన్నత శత జయంతి సభ స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన నేటి సాయంత్రం మెడికల్ కాలేజీలో జరిగింది.

గుంటూరు పట్టణ ఇన్కమ్ పన్ను ఉపాధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ జోషి మాట్లాడుతూ లెనిన్ జీవితవిశేషాలను వివరించారు. కమ్యూనిస్టు సిద్ధాంత సవక్త మార్క్సియొక్క సోషలిస్టు సిద్ధాంతాన్ని ప్రథమంగా సోవియట్ యూనియన్‌లో అమలుజరిపి సోషలిజంయొక్క అద్భుత విజయాలను లెనిన్ నిరూపించారని చెప్పారు.

అనేక వందల సంవత్సరాలుగా పెట్టుబడిదారీ విధానం సాధింపలేని తుది విజయాలను 50 సంవత్సరాలలో సోషలిస్టు సిద్ధాంతం ద్వారా సోవియట్ యూనియన్ సాధింప గలిగిందని శ్రీ జోషీ అన్నారు.

లెనిన్ భారతదేశానికి అత్యంత ఆప్త మిత్రులని చెప్పారు. తమదేశం క్లిష్ట పోరాటదశలో వున్నప్పటికీ, భారత స్వాతంత్ర్య సమరం సందర్భంగా తిలక్ ప్రభృతులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ లెనిన్ వ్యాసం వ్రాశారని తెలిపారు.

ఒకప్పుడు సోషలిస్టులన్నా, కమ్యూనిస్టులన్నా దోపిడీదారులుగా పరిగణింపబడే దశ మారి ప్రతిదేశం సోషలిజాన్ని స్వీకరించక తప్పని దశ వచ్చిందన్నారు.

సమావేశానికి డాక్టర్ ఎ. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు.

ఇన్కమ్ పన్ను కార్యాలయంలో

గుంటూరు ఇన్కమ్ పన్ను కార్యాలయం మేడపై సాయంత్రం 7½ గంటలకు లెనిన్ జయంతి సభజరిగింది. గుంటూరుఇన్కమ్‌పన్నుశాఖాధ్యక్షులు శ్రీ గోళ్ళమూడి నారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పి. హనుమయ్య, వావిలాల వీరభద్రరావు, మరో విద్యార్థి మాట్లాడారు.

ఇన్కమ్ పన్ను ప్రధాన కార్యదర్శి శ్రీగూడవల్లి నాగేశ్వరరావు సభికులకు స్వాగతం చెప్పారు. వేదికపై లెనిన్ నిలువెత్తు చిత్రాన్ని వుంచారు.

లక్ష్యసాధనలో ప్రణాళికల వైఫల్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

మూడు పంచవర్ష ప్రణాళికలు, మూడు వార్షిక ప్రణాళికద్వారా సాధింపబడిన లాభనష్టాలపై ప్రణాళికా సంఘం తయారు చేసిన సమీక్షను బట్టి, అధికతర పెట్టుబడులు వివిధ యోగ్యత పడిపోవటమే, సాధించిన అభివృద్ధి లక్ష్యాల ప్రమాణాలను జేయకోలేదని తేలింది.

అనేక కీలక రంగాల్లో నిర్వహణా చెయ్యడంలో జాప్యం, నిర్మాణాల్లో ఆగు, ఖర్చు ఎస్టిమేట్లను తరచు మారుస్తూ వుండటం, శక్తిసంతను పూర్తిగా వినియోగించక పోవడం-యీ కోట్లు త్రోసివుచ్చలానంతగా వ్యక్తమయాయని ఆ నివేదిక పేర్కొంది.

వేగం, పొదుపు, సామర్థ్యాలపట్ల చూపవలసినంత శ్రద్ధ చూపలేదు.

తిరిగి పెట్టుబడులు పెట్టడానికి తగినంతగా లాభాలు ఆర్జించడంలో ప్రభుత్వరంగ సంస్థలు విఫల మయాయి.

తృతీయ పంచవర్ష ప్రణాళికలోని మొదటి నాలుగు సంవత్సరాల్లో 1960-61 ధరల ప్రాతిపదికపై 20 శాతం పెరిగిన జాతీయాదాయం చివరి సంవత్సరంలో 5.7 శాతం వడిపోయిందని సమీక్ష పేర్కొంది. 1966-67 లో సంభవించిన దుర్భిక్షం ఫలితంగా జాతీయాదాయంలో 1 శాతం మాత్రమే పెరుగుదల కనిపించిందనీ, అయితే 1967-68 లో మంచి పంటలు పండటంతో ఆనంవత్సరం జాతీయాదాయం 8 శాతం పెరిగిందనీ సమీక్ష పేర్కొంది.

1965-66 నాటి తలసరి ఆదాయం 1960-61 నాటి ఆదాయంతో దాదాపు సమానంగా ఉంది. జాతీయాదాయంలో కనిపించిన కొద్దిపాటి పెరుగుదల 2.5 శాతం జనాభా పెరుగుదలతో తుడిచి పెట్టుకుపోయింది.

విదేశీ సహాయంపై ఆధారపడటం ఎక్కువైందనీ, లోటు బడ్జెట్ విధానం అనుసరించవలసి వచ్చిందనికూడా యీ సమీక్ష పేర్కొంది.

ద్రవ్యోల్బణం ఉత్పత్తి కారణంగా దేశీయ పొదుపు దెబ్బతిన్నది. ఆర్థికాభివృద్ధి వనరులు కొట్టుకుపోయాయి.

1965 లో విదేశీ సహాయం తుంటు పడటంతో మన విదేశీ మారక పరిస్థితి మరింత హీనంగా తయారైంది. దానితో ఆ సంవత్సరం అహారధాన్యాలు మరింత అధికంగా చేసుకోవలసి వచ్చిందని సమీక్ష పేర్కొంది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి హైకోర్టు సంజాయిషీ నోటీస్

కాశీపూర్ ఘటనలపై

కలకత్తా, ఏప్రిల్ 22

కాశీపూర్ తుపాకి కర్మాగారంలో యీనెల 8 న జరిగిన కాల్పుల సందర్భంగా ముగ్గురు పైకి కాదికారులపై పోలీసు మేజిస్ట్రేట్ జారీచేసిన అరెస్టు వారంటును ఎందుకు రద్దు చెయ్యరాదో తెలుపుకోవలసిందిగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి కలకత్తాహైకోర్టున్యాయమూర్తి శ్రీ ఎన్. సి. కాలూఖార్ నేడొక నోటీసు పంపారు.

ఆ ముగ్గురు పైన్యాధికారులనూ ఏప్రిల్ 23వరకు పోలీసు కోర్టులో హాజరు పరచాలన్న ఉత్తర్వును జాగ్రత్తగా నిలుపుచేస్తూ నేటి ఉత్తర్వునుకూడా హైకోర్టు పంపారు చేసింది.

బ్రిగేడియర్ మహాసింగ్ రైఫిల్, సబ్ ఏరియా కమాండరు పోర్ట్ విలియం తరపున హైకోర్టులో యీ దరఖాస్తు పెట్టబడింది.

జోగిష్ చంద్ర చటర్జీ మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

రాజ్యసభలోని కాంగ్రెస్ సభ్యులు శ్రీ జోగిష్ తండ్రి తదర్జీ దీర్ఘకాలం అస్వస్థత తదుపరినేడిక్కడ మరణించారు. ఆయన వయస్సు 74 సంవత్సరాలు.

ప్రముఖ విప్లవకారుడైన తదర్జీ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నందుకు పలుమార్లు జైలుకు వెళ్ళారు. కాకోరీ కుట్రకేసుతో ఆయనకు సంబంధమున్నందుకు యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్ష విధింపబడింది

ఆయన 1940 లో కాంగ్రెసునుండి వైదొలగి రివల్యూషనరీ సోషలిస్టుపార్టీని ఏర్పరిచారు. 18 సంవత్సరాలపాటు ఆపార్టీ కార్యదర్శిగా వున్నారు.

1955 లో తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. 1958 ఏప్రిల్‌లో రాజ్యసభకు ఎన్నికైనారు. అప్పటినుండి రాజ్యసభ సభ్యులుగావున్నారు.

సాంకేతికరంగంలో భారత్ అభివృద్ధి

ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుని ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

భారతదేశం సాంకేతికశాస్త్ర పరిశోధనలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని ఉజ్బెకిస్థాన్ రిపబ్లిక్ అధ్యక్షులు అర్ కుర్బనోవ్ ప్రశంసించారు.

వారిరోజుల పర్యటనానంతరం నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ భారతదేశం గణనీయమైన అభివృద్ధిని సాధించేందుకు అవసరమయిన వనరులు ఎన్నో వున్నాయని కుర్బనోవ్ అన్నారు.

పారిశ్రామిక ప్రాజెక్టులు నెలకొల్పడంలోను, సాంకేతిక నిపుణులకు శిక్షణ యివ్వడంలోను భారత - ఉజ్బెక్‌లు సహకారాన్ని అందించుకుంటున్నాయని అన్నారు. ఉజ్బెకిస్థాన్‌కు భారత్ 20 రకాల పారిశ్రామిక వస్తువులను సప్లయిచేసిందని తెలియచేశారు.

మహాత్మాగాంధీ జయంతి ఉత్సవాలను ఉజ్బెకిస్థాన్ కూడ జరుపుకుంటున్నదని కుర్బనోవ్ అన్నారు.

బెంగాల్‌కు 25 లక్షల గ్యాలన్ల ఆల్కహాలు సప్లయి

కలకత్తా, ఏప్రిల్ 22

బెంగాల్‌కు లోటుగావున్న 25 లక్షల గ్యాలన్ల పారిశ్రామిక ఆల్కహాలు సప్లయి చేసేందుకు కేంద్రం అంగీకరించింది.

రాష్ట్రవైద్యశాఖామంత్రి శ్రీ కృష్ణచంద్ర హల్దార్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్ర నుండి 20,000 టన్నుల మొలాసెస్‌ను కూడ బెంగాల్‌కు సప్లయి చేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు.

వినుకొండ పంచాయితీలో పూర్తిపన్ను వసూలు

వినుకొండ, ఏప్రిల్ 24

వినుకొండ గ్రామపంచాయితీలో 1968-69 వ సంవత్సరానికి గాను పూర్తి పన్నులు వసూలు అయినవి. గత పది సంవత్సరాల నుండి యిలా జరుగలేదు. పన్ను వసూలు కార్యక్రమానికి తోడ్పడ్డ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ ఆంజనేయులును, యితర సిబ్బందిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభినందించారు.

హిందూస్తాన్ ఫ్యాక్టరీలో త్వరలో ట్రాక్టర్ల ఉత్పత్తి

బెంగుళూరు, ఏప్రియల్ 23

ప్రభుత్వ రంగంలోని హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ వ్యవసాయంలో వినియోగపడే 20 అశ్వికశక్తిగల ట్రాక్టర్లను ఉత్పత్తి చేయబోతోంది.

ఈ కొత్త ప్రాజెక్టును హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ మైనింగ్ అండ్ మెషినరీ ఫ్యాక్టరీ జెకోస్లొవేకియాతో కలసి ఏంతోర్ ఫ్యాక్టరీ సంయుక్తంగా ప్రారంభిస్తాయి.

ఈ ట్రాక్టర్లు మెత్తటి, నల్లరేగడి భూములలో పనిచేస్తాయని చైర్మన్ శ్రీ యస్ యం పాటిల్ తెలియ చేశారు.

గత సంవత్సరం, వచ్చిన ఆర్థిక తిరోగమన కారణంగా ఫ్యాక్టరీలు పూర్తి పనిచేయించే వుద్దేశంతో ఫాక్టరీ మేనేజిమెంటు యీ కొత్తమార్గాన్ని చేబట్టినట్లు ఆయన అన్నారు.

గత సంవత్సరం 40 శాతం ఉత్పత్తి శక్తి వినియోగింపబడకుండా వుండిగా, ఈ సంవత్సరం ఉత్పత్తిశక్తి రు. 20.5కోట్లలో 20 శాతం కూడా వినియోగించుకోడం లేదు అందుచేత, కలకత్తాలో ప్రింటింగ్ ప్రెస్సులో ఉత్పత్తి బెంగుళూరులో టైకాస్టింగ్, హైదరాబాదులో వ్యవసాయ యంత్రాల ఉత్పత్తి ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.

విదేశీ మార్కెటులో ప్రవేశం

అమెరికా, తదితర ప్రపంచ మార్కెట్లలో పెద్దయెత్తున ప్రవేశించేందుకు ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్, యంత్ర పరికరాల ఫ్యాక్టరీ ఒక పెద్ద ఎత్తుకాన్ని తయారు చేస్తోంది

1975-76 నాటికి సుమారు రు 15 కోట్లు విలువగల పరికరాలను ఎగుమతి చేసేందుకు అత్యంగా నిర్ణయించుకొని అందుకు అవసరమైన వద్దతులలో కేటలాగులు, అడ్వర్టైజ్‌మెంట్లు, ప్రచారం నిర్వహించేందుకు పథకం వేస్తోంది.

ఎగుమతులను వృద్ధిపరచేందుకు ప్రచారం చేసేందుకు ఏప్రిల్ 25 వ తేదీనుండి లక్షు అంగీకరించాయి.

శంకరాచార్య ప్రసంగం

భారత షెడ్యూల్డు కులాల, తెగల సమాఖ్య ఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

అస్పృశ్యతపై పూరీ శంకరాచార్య చేసిన ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తూ, భారత షెడ్యూల్డు కులాల, తెగల, ఇతర వెనుకబడిన తరగతుల సమాఖ్య కేంద్ర కార్యవర్గ కమిటీ ఒక ప్రకటన చేసింది.

అస్పృశ్యతపై పూరీశంకరాచార్య ప్రసంగాలు చేస్తున్న చోట్లలో నల్లజెండాల ప్రదర్శనలు చేయాలని కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

అస్పృశ్యత ఉండాలని బోధించే మతవాదులను, వారి స్థానాల నుంచి తొలగించి వేయాలని, వారికి వంశపారంపర్యంగా వచ్చే అధికారాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

అస్పృశ్యత నివారణకు కులాంతర, మతాంతర, వివాహ సంస్థలను కేంద్రంలో సంక్షేమ సంస్థలలో ఏర్పాటు చేయాలని పేదిక రాష్ట్రాలలో కూడా బ్రాంచీలను ఏర్పాటు చేయాలని సమాఖ్య సూచించింది కులాంతర, మతాంతర వివాహాలు చేసుకోదల్చినవారికి అన్ని సౌకర్యాలు ఈ సంస్థ కలుగజేయాలని కార్యవర్గం పేర్కొంది

ఈ సమావేశానికి శ్రీయుతులు ఎం. నారాయణ రెడ్డి, తులసీ దాస్ దాసప్ప, ఎం. వి. రాణా ఎస్ ఎ. ఆహూ, లలిత సేన్, కె. షంత్రె వీరంతాపార్లమెంటు సభ్యులు.

ఓటల ఎగుమతిలో పోటీ నివారణ

టోక్యో, ఏప్రిల్ 22

వాయిదా పద్ధతిపై ఎగుమతిపై నౌకలను ఎగుమతిచేసేందుకు అవకాశాలను కల్పించే విషయంలో ప్రపంచంలో నౌకలను నిర్మించే 12 దేశాల మధ్య పోటీని నివారించేందుకు ఒప్పందం కుదిరినట్లు జపాన్ రవాణా సంప్రతిత్వ శాఖ నేడు తెలిపుకేసింది.

నౌకా నిర్మాణంలో ఆర్థిక సహకారము, అభివృద్ధి నిమిత్తం జరిగిన 12 దేశాల అడ్‌హాక్ కమిటీ సమావేశంలో పై ఒప్పందం కుదిరినట్లు మంత్రిత్వశాఖ తెలిపింది. కొత్త దిగుమతులు యిచ్చే దీర్ఘ కాలిక ఏర్పాటుపై పరిమితి విధించాలని కూడా ఆ దేశాలు అంగీకరించాయి.

నాగార్జునసాగర్‌లో సంస్కృత పాఠశాల

నాగార్జునసాగర్, ఏప్రిల్ 23

నాగార్జునసాగర్‌లో ఒక సంస్కృత పాఠశాల భవనానికి గత సోమవారంనాడు కలెక్టరు నల్లమడి శ్రీమతి రమేష్‌గోపర్ శంకుస్థాపన చేశారు.

ఈ శంకుస్థాపన కార్యక్రమానికి నల్గొండ కలెక్టర్ శ్రీ రమేష్ గోపర్, నాగార్జునసాగర్ డామ్ సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీ ఎం గోపాలరావు, జనసంబంధశాఖ అధికారి శ్రీ వై. రామారావు, తదితర అధికార అనధికారులు పలువురు హాజరయ్యారు.

భారత్‌కు పొరుగు దేశాల ప్రమాదం

కొనసాగుతున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఇరుగు పొరుగునగల రెండు అమిత్ర దేశాలు చైనా - పాకిస్తాన్‌ల నుండి భారతదేశానికి గల ప్రమాదం కొనసాగ

రాజకీయ పార్టీలకు కంపెనీ విరాళాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

75 కంపెనీలు వివిధ రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలను గుర్తు పెట్టు బడుల విచారణ కమిషన్ ప్రకటించింది.

1966-67 లో రు. 87,88,983, 1967-68 లో రు. 95,80,030, 1968 69 లో రు 3,52 851 తో 75 కంపెనీలు రాజకీయ పార్టీలకు విరాళా లిచ్చాయి.

1968-69 లో యిచ్చిన విరాళాలలో రు. 3,34,851 కాంగ్రెసుకు రు. 18,000 స్వతంత్రపార్టీకి ముట్టాయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీశాఖ
ఆత్మకూరు (కర్నూలు జిల్లా)

కలప వేలం

కర్నూలుజిల్లా ఆత్మకూరు అటవీశాఖలోని పిడ్డాపురం సెటిల్‌మెంటు కూపు వేలము ఆత్మకూరు అటవీశాఖాధికారివల్ల గానీ, వారి ప్రతినిధివల్లగానీ, ఆత్మకూరు జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయ ఆవరణములో 25—4—69 వ తేదీన 11 గంటల నుండి ప్రారంభింపబడును. వేలము వివరములు, వాటి నిబంధనలు ఆత్మకూరు జిల్లా అటవీశాఖాధికారి నుండి పొందవచ్చును.

(సం.) డి. పి. చౌదరి,
జిల్లా అటవీ శాఖాధికారి,
ఆత్మకూరు.

రాష్ట్రాల సలహా మీదనే కేంద్ర రిజర్వు దళాల వినియోగం

శ్రీ జ్యోతి బాసు పునరుద్ఘాటన

కలకత్తా, ఏప్రిల్ 23

శాంతి భద్రతలు రాష్ట్రానికి చెందినవిషయం కనుక, కేంద్ర రిజర్వు పోలీసులు రాష్ట్ర ప్రభుత్వ చెప్పు చేతల్లో వుండాలని పశ్చిమబెంగాల్ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న ఇక్కడ పునరుద్ఘాటించారు.

శ్రీ జ్యోతిబాసు ఢిల్లీనుంచి తిరిగివచ్చిన అనంతరం ఎత్తికా విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర సీటిపాడుదళాలు అంగీకరిస్తేనే తప్ప ఫరక్కాలో కేంద్ర రిజర్వు పోలీసులను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించడం జరగదని, అంటే దానిఅర్థం రెండు పోటీ పోలీసు దళాలను ఏర్పరచడమేనని పేర్కొన్నారు.

శ్రీ బాసు దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీని ఉదహరిస్తూ, కేంద్ర ఉక్కుశాఖ మంత్రి పార్లమెంటులో చెప్పినట్లుగా ఫ్యాక్టరీ గేటువద్ద ఎటువంటి గొడవలు జరగలేదని, ఒకవేళ ఏమైనా గొడవలింటూ జరిగితే ఫ్యాక్టరీ లోపల జరిగివుండాలని తెలియజేశారు. ఉక్కుశాఖ మంత్రికి సరైన సమాచారం అందలేదన్నారు.

క్రమశిక్షణ లోపించిన భద్రతా దళ సభ్యులు ఫ్యాక్టరీ గేటు దగ్గిర ఇంకా కాపలా కాస్తున్నారని శ్రీ పునాచా లోక్‌సభలో నిన్న తెలియజేశారు.

దుర్గాపూర్‌లో ఇండియన్ పోలీసు సర్వీసుకు చెందిన ఓక సెక్యూరిటీ అధికారి ఇటీవలే తొలగించడం జరిగిందన్నారు

జనవరి పరిశ్రమలోని ఆర్థిక ఇబ్బందులను పరిశీలించే నిమిత్తం ఒక టారిఫ్ కమిషన్‌ను ఏర్పాటు చేయవలసిందిగా భారత జనవరి మిల్లుల సంఘం కోరిన అభ్యర్థనను ఉప ప్రధాని శ్రీ మురార్జీ త్రోసివేశారని శ్రీ జ్యోతిబాసు పేర్కొన్నారు.

తాను ఇటీవల ఉపప్రధాని శ్రీ మురార్జీతో జనవనార పరిశ్రమ సమస్యలను చర్చించడం జరిగిందని. జనవనార పరిశ్రమకు ఎగుమతి సుంకాల విషయంలో అదనపు రాయితీలపట్ల ఏముఖత వెల్లడించారని శ్రీ జ్యోతిబాసు పేర్కొన్నారు.

జనవనార పరిశ్రమ పరిస్థితులను కేంద్రం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని శ్రీ మురార్జీ తమకు తెలియజేశారని వివరించారు.

కేంద్రం నుంచి తమ రాష్ట్రానికి అదనపు అధికారాలు సంపాదించడానికి ప్రజలు తమ ఉద్యమం కొనసాగించాలని శ్రీ జ్యోతిబాసు విజ్ఞప్తి చేశారు

శ్రీ జ్యోతిబాసు జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొని నిన్న రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చిన సందర్భంగా ఎత్తికా విలేకర్ల గోష్ఠి జరిగింది. రాజధానిలో తాము జరిపిన దీర్ఘ సంధానాల వల్ల కేంద్ర, రాష్ట్రాల సంబంధాలు ఏమైనా మెరుగుపడ్డాయా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

సంబంధాలు మెరుగు పడ్డాయాలేదా అన్న విషయం చెప్పడం ఇప్పుడప్పుడే సాధ్యం కాదని. కొన్ని కొన్ని విషయాలలో కేంద్ర నాయకులు సుముఖత వ్యక్తపరిచారని. కాని కొన్ని విషయాలలో ఇంకా అభిప్రాయభేదాలు వెదొలగలేదని ఉప ముఖ్య మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రాలకు అదనపు అధికారాలు ఇవ్వడాన్ని ఉదహరిస్తూ, ఈ విషయంపై తమ నిర్దిష్టమైన సూచనలు తెలియజేయవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కోరారు. ఈ విషయం గురించారంనాడు రాష్ట్రమంత్రివర్గం సమావేశంలో చర్చించడం జరుగుతుందని శ్రీ జ్యోతిబాసు తెలియజేశారు.

ఎక్కువ అధికారాలు తాము కేంద్రాన్ని అడిగినప్పుడల్లా తమను బలహీనపర్చడానికే ఈవిధంగా కోరుతున్నామని కేంద్రం భావిస్తోందని, కేంద్రంలో అధికారాన్ని కేంద్రీకరించడానికి వారు మా అధికారాన్ని తీసుకోవడము ప్రారంభిస్తే భారతదేశం అంత బలహీనపడిపోతుందని శ్రీ జ్యోతిబాసు ప్రకటించారు.

రాష్ట్రాల న్యాయ సమ్మతమైన కోర్కెలను కేంద్రం అంగీకరించకపోతే, అన్ని రకాల భావాంధ్రనీయమైన పరిస్థితులు తలెత్తుతాయని, తెలంగాణా సమస్యకు ఇదేకారణమని ఆయన ఉద్ఘాటించారు.

రాష్ట్రాలు ఎక్కువ అధికారాన్ని కోరడం, దేశాన్ని విచ్ఛిన్నంచేయాలన్న ఉద్దేశంతో కాదని. దేశ సమగ్రతను పరిరక్షించాలంటే రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలివ్వాలని శ్రీ బాసు తెలియజేశారు.

భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడడంవల్ల దేశ ఐక్యతభంగపడబోదని తానుభావిస్తున్నట్లు తెలియజేశారు.

కొన్ని బ్రిటిష్‌సంస్థలను కేంద్రంస్వాధీనం చేసుకోవటం, రాష్ట్రంలో రైల్వేవాగన్ల ఉత్పత్తిదాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు వంటి వాటిపై కేంద్రం సుముఖంగానే వుంటుంది. కొన్ని విషయాలలో కేంద్ర రాష్ట్రానికి మధ్యఇంకా అభిప్రాయ భేదాలు ఉన్నాయి.

కాంగ్రెసేతర పార్టీల సంఘటన

శ్రీ భోలా ప్రసాద్ సూచన

పాట్నా, ఏప్రిల్ 20

కనీస సాధారణ కార్యక్రమం మీద కాంగ్రెసేతర పార్టీలన్నీ ఒక సంస్థగా రూపొంది వచ్చే సాధారణ ఎన్నికలలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ శక్తిగా నిలవాలని బీహార్ ఎస్. యస్. పి. నాయకుడు శ్రీ భోలా ప్రసాద్ సింగ్ నేడు సూచించారు.

కాంగ్రెసేతర పార్టీల మధ్య యీవిధంగా విభజనను తొలగించవచ్చని శ్రీ సింగ్‌భావం. మితవాద, అతివాద శక్తుల మధ్య పోరాటాన్ని ఉధృతంచేసి వాటిని బలపరచాలని కాంగ్రెసు నాయకత్వం భావిస్తుంది. దీనివల్ల కాంగ్రెసు తిరిగి అధికారంలోకి రావచ్చునని భావిస్తున్నదని శ్రీ సింగ్ పత్రికలవారికి చెప్పారు అవినీతి ఆరోపణలపై పాట్నా అభివృద్ధి సంస్థలోని ఒక ఇంజనీరును కాషియర్‌ని అరెస్టు చేయడం వల్ల తాను మంత్రిపదవిలో వుండగా నియమించిన యీ సంస్థ 1, బోర్డును సమర్థించింది.

ఈ ముగ్గురు వ్యక్తులను నియమించినందుకు తాను ప్రజలకు క్షమాపణ చెప్పుకున్నానని ఆయన అన్నారు.

ప్రజలను అవినీతి మార్గంలో నడవడానికి యీ టెస్టు ప్రయత్నిస్తున్నది గాబట్టి దీనిని రద్దుచేయాలని శ్రీ సింగ్ డిమాండ్ చేశారు.

వర్ధమాన దేశాల సరుకుల వాణిజ్యం

సింగపూర్, ఏప్రిల్ 21

వర్ధమాన దేశాలలో ఉత్పత్తిచేయబడిన సరుకుల అమ్మకాలలో పోటీని అభివృద్ధి పరచేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏగుమతి దుబారాలు యిచ్చే విషయంలో పునః పరిశీలన జరపాలని భారత్‌తిరిగి ప్రతిపాదించింది.

నిడ్లీలో ఇటీవలజరిగిన ఆసియా అభివృద్ధి బ్యాంకు సమావేశంలో భారత ప్రతినిధిమురార్జీ దేశాయ్ పై ప్రతిపాదన చేశారు ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక కమిషన్ 25 వ సమావేశంలో అదే ప్రతిపాదనను భారత ప్రతినిధి శ్రీ బి. డి. జయల్ పునరుద్ఘాటించారు

సభ్యదేశాల భూభాగాలలోని ప్రాజెక్టులకు నయం కంగా ఆర్థిక సహాయం చేసే విషయంకూడా భారత ప్రతినిధి మరొక సూచన చేశారు.

ఎటువంటి నిర్బంధాలు లేకుండా, బ్యాంకి ప్రత్యేక నిధికి సంపన్న దేశాలు తమ సహాయాన్ని అందివ్వాలనీ. అన్ని సభ్య దేశాలకు అనుగుణంగా రుణాలు లభించేలా చూడాలనీ ఆయన సూచన చేశారు.

అంతకుముందు సమావేశం ఆసియా ఇన్‌స్టిట్యూట్ నిర్వహణ కౌన్సిల్ నివేదికను ఆమోదించింది. కౌన్సిల్‌లోని ఖాళీలను భర్తీచెయ్యడానికి ఏడుగురు కొత్తసభ్యులను ఎన్నుకున్నారు. ఆస్ట్రేలియా, జపాన్, భారత్, ఇరాన్, ఇండొనీషియా ఫిలిప్పీన్స్. పాకిస్తాన్‌లకు చెందిన సభ్యులు ఎన్నుకోబడ్డారు.

అమెరికాలో యుద్ధవ్యతిరేక ఆందోళన తిరిగి ప్రారంభం

12 విశ్వ విద్యాలయ భవనాల ఆక్రమణ

వాషింగ్టన్, ఏప్రిల్ 23

నిక్సన్ పదవీస్వీకారం చేసిన తర్వాత తాత్కాలికంగా సద్దుమణిగిన వియత్నాం యుద్ధ వ్యతిరేక విద్యార్థి ఆందోళన నేడు తిరిగి అమెరికా అంతటా ప్రారంభమయింది.

నిక్సన్ కొత్త పాలన యంత్రాంగం "హనీమూన్" యిక ముగిసిందని విద్యార్థి నాయకులు నేడు హెచ్చరించారు.

వియత్నాంలో యుద్ధం కొనసాగినంత కాలం సైన్యంలో తాము చేరబోమని వారు పేర్కొన్నారు. దాదాపు 250 మంది విద్యార్థి నాయకులు వియత్నాం యుద్ధం "అన్యాయం. అక్రమం," అని ప్రకటించారు.

ప్రకటన చేసిన వారిలో ఎక్కువమంది విద్యార్థి పత్రికలను నిర్వహించేవారు వున్నారు. యుద్ధ వ్యతిరేకంగా తాము అహింసాయుత ఎద్దతులలో పిరనన తెలియచేయగలమని వారు ప్రకటించారు.

ఆందోళనలో భాగంగా నేటి రాత్రికి మొత్తం 12 యూనివర్సిటీలలో నిరసన ప్రదర్శనలు, సమ్మెలు, యూనివర్సిటీ భవనాలను ఆక్రమించుకోవటం జరిగాయి.

సైన్యంలో చేర్చుకునే నిర్బంధికి చెందిన యిద్దరు అధికార్లను ఫిక్స్‌స్టాసీ వద్ద విద్యార్థులు గదిలోపెట్టి తాళం వేశారు.

సైన్యంలో చేరేందుకు నిరాకరించినందుకు ప్రస్తుతం 800 మంది జైళ్ళలో శిక్షలు అనుభవిస్తున్నారు. 4000 మందికి పైగా సైన్యంలో చేరబోమని తెలియచేస్తూ ఎత్రాలను సంపించారు. మరొక 10 000 మంది తేనిలోకి ప్రవేశించడంద్వారా తమ నిరసనను తెలియచేస్తామని విద్యార్థినాయకులు తెలియచేశారు.

రాజ్యాంగాన్ని సవరించాలి

శ్రీ నంబూద్రిపాద్ పునరుద్ఘాటన

పూనా, ఏప్రిల్ 22

దేశంలో రాజకీయ పరిస్థితి మారుతున్న కారణంగా కేంద్ర-రాష్ట్ర సంబంధాలను పునః పరిశీలించాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ పునరుద్ఘాటించారు.

రాజ్యాంగాన్నిబట్టి చూసినట్లయితే ఒకే పార్టీ అధికారంలో వుండాలని వుంది. కాని యిప్పటి పరిస్థితులనుబట్టిచూస్తే అది అన్వయించేట్లు లేదుగావున రాజ్యాంగాన్ని సవరించాలని శ్రీ నంబూద్రిపాద్ కోరారు.

కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై శ్రీ నంబూద్రిపాద్ యిక్కడ మాట్లాడుతూ చెప్పారు. రాజ్యాంగాన్ని సవరించడమనేది త్రోసివేయరాదని ఆయన కోరారు.

దేశంలోని అన్ని వర్గాలవారికి ఈ సమస్యపై అభిలాష వున్నదని ఆయన చెప్పారు. జాతీయ సమగ్రత కాపాడబడాలంటే సత్వర రాజ్యాంగసవరణ ఎంత అవసరమో తాను క్రియాత్మకంగా తెలుసుకోగలుగుతున్నానని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

దుర్గాపూర్ ఘటనలు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21

ప. బెంగాల్ ప్రభుత్వం వద్ద నుండి ఆదేశాలు వచ్చినప్పటికీ, దుర్గాపూర్ ఉక్కు-కర్మాగార యజమానులకు సాయం చేయడంలో రాష్ట్ర పోలీసులు వైఫల్యం చెందారు. భద్రతాదళాలకు చెందిన కొన్ని ఆరావకశక్తులు కర్మాగార ద్వారాలను అడుపులో వుంచుకొన్నాయని, శ్రీ డి. ఎన్. ఎ టోడియా (స్వ) యిరవలు తెచ్చిన కాలింగ్ అటెన్షన్ తీర్మానానికి కేంద్ర ఉక్కు మంత్రి శ్రీ పి. యమ్. పునాచా పై విధంగా లోక్‌సభలో చెప్పారు. పని వారిలో క్రమశిక్షణ కరువైందని, ఉక్కు కొలిమి మూతపడడానికి వారే కారణమని తీర్మానంలో శ్రీ టోడియా ప్రభృతులు వాదించారు.

పరిశ్రమలో ప్రశాంతతను నెలకొల్పడానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తనకు హామీయిచ్చారని శ్రీ పూనాచా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పరిశ్రమలో ప్రశాంతతను కాపాడటాన్ని తాను ఆహ్వానిస్తానని ఆయన చెప్పారు.

దుర్గాపూర్ ఉక్కు కర్మాగార వ్యవహారాలను పరిశీలించేందుకు హిందూస్తాన్ ఉక్కు కర్మాగారంనుండి సాంకేతిక ప్రవీణుల బృందాన్ని పంపుతున్నట్లు ఆయన చెప్పారు.

కార్మిక అశాంతివల్ల ఎంత నష్టం వాటిల్లిందో తాను చెప్పకూడదని శ్రీ పునాచా చెప్పారు.

1968 69 లో దుర్గాపూర్‌లో రు. 215కోట్లు నష్టంవచ్చినట్లు శ్రీ పునాచా చెప్పారు.

ప్రధానశత్రువులవారిని రాష్ట్రపోలీసులు అరెస్టుచేయడాన్ని గురించి ప్రసంగిస్తూ సమయం వచ్చినప్పుడు న్యాయస్థానం నిజం చెప్తుందన్నారు.

బ్రిటిషుప్రభుత్వ సాయంతో నిర్మించిన కర్మాగారం గాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మీతో సహకరించకపోవచ్చునని శ్రీ ఎస్. నైగల్ అనగా, కర్మాగారం బెంగాల్‌లో వున్నప్పటికీ అది జాతి సొత్తని శ్రీ పూనాచా చెప్పారు.

యూనియన్ల గుర్తింపు సమస్యగురించి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ (యస్. యస్. పి.) ప్రశ్నించగా, 1967 లో రాష్ట్ర అధికారులను సభ్యత్వ పరిశీలన చేయమన్నామని వారింత వరకు ఒక నివేదిక పంపలేదని, త్వరలోనే దర్యాప్తు తీసుకోబడతాయని శ్రీ పూనాచా బదులు చెప్పారు.

తారాపూర్ రెండవ రియాక్టర్‌లో ఉత్పత్తి

బొంబాయి, ఏప్రిల్ 25

భారతదేశ ప్రప్రథమ అణుశక్తి కేంద్రం తారాపూర్‌లోని రెండవ రియాక్టర్‌లో నిన్న సాయంత్రంనుంచి వాణిజ్యాత్మక ఉత్పత్తి ప్రారంభమైంది.

ఈ విషయాన్ని తారాపూర్ అణుశక్తి కేంద్రం అధికారి శ్రీ ఎం. ఎస్. వక్రవర్తి పత్రికా విలేకర్లకు తెలియచేస్తూ నిన్న రాత్రి తొమ్మిదిగంగలకు 15 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరిగిందని వివరించారు

తారాపూర్‌లోనిరెండు అణు రియాక్టర్లలో నుంచి గుజరాత్, మహారాష్ట్రవిద్యుత్‌గ్రిడ్‌లకు అణుశక్తి సరఫరా అవుతున్నదని పేర్కొన్నాడు.

రెండవ రియాక్టర్‌లోకూడాపనిప్రారంభించాలనేవిషయంఒకటిన్న రస్థాయిసమావేశంలో నిర్ణయించబడిందని, దీనికి తారాపూర్ అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ విక్రమ్ సారాభాయి అధ్యక్షత వహించారని శ్రీ వక్రవర్తి తెలియజేశారు.

రెండు రియాక్టర్లు వచ్చేనెలనాటికి పూర్తి ఉత్పత్తి ప్రారంభమవుతుందని ఆయన తెలియజేశారు.

స్వదేశీ పథకంగా నాలుగవ ప్రణాళిక

జనసంఘ కార్యవర్గ సూచన

బొంబాయి, ఏప్రిల్ 23

ప్రజల వాంఛల సఫలీకృతం అయ్యే విధంగా, అభివృద్ధి ఫలితాలు సామాన్య మానవునికి అందుబాటులో వుండే విధంగా నాలుగవ ప్రణాళికను స్వదేశీ పథకంగా మార్చాలని జనసంఘ కార్యవర్గం ప్రణాళిక సంఘాన్ని, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

బొంబాయి దీనదయాళ్ నగరంలో జనసంఘ కార్యవర్గ సమావేశం రెండు రోజులపాటు జరిగింది. నాలుగవ ప్రణాళికపై ఒక తీర్మానం చేశారు. ప్రజలలో ప్రణాళిక పట్ల శ్రద్ధాసక్తులు. ఆర్థిక కలిగిందకపోతే ఆర్థిక పునరుజ్జీవనం విజయవంతం కాదని కార్యవర్గం పేర్కొంది.

అందివేసిన చేయి!
శ్రీ గిరిజా గైడ్స్
3, 4, 5 తరగతులకు
(ప్రతి తరగతికి అన్ని సబ్జెక్టు ఉంటాయి)
మేలైనవి!
ప్రచురణ:
శ్రీ గిరిజావాణీ పబ్లిషర్స్,
విజయవాడ—1.

తెలుగు ఫిలిం డిస్ట్రిబ్యూటర్లకు మనవి

ముక్తా ఫిలిమ్స్‌వారి "బొమ్మలాట" యే M. V R Movies వారి హాస్య ప్రధాన సాంఘిక నేర పరిశోధక తెలుగు చిత్రం "బొమ్మలాట" A V.M. Studioలో సర్వాంగ సుందరంగా తయారై యీ నెలాఖరుకు సెన్సారుకు సిద్ధమవుతుంది. జయశంకర్, జయలలిత, మనోరమ, సమ్పూర్ణ సెటనః లారెల్ హార్డీలను మరపించు నాగేష్ & చోల కడుపుబ్బ నవ్వించే హాస్యము, మహాకవి శ్రీశ్రీ గారి మాటలు, పాటలు నిర్వహణ. సుశీల, యల్. ఆర్. ఈశ్వరి, బాల సుబ్రహ్మణ్యంల మధురమైన పాటలు. తమిళనాడులో మాదిరి జిల్లాల వారీగా, ఏరియాల వారీగా అమ్మదలచినాము. తెలుగు చిత్రాలకు లక్షలు పెట్టుబడి పెట్టి, తిరుపతి వెంకటేశ్వరునిపై భారము వేస్తారా! లేక తక్కువ పెట్టుబడితో శ్రద్ధగా అడించుకొని గ్యారంటీ లాభం పొందుకొంటారా! త్వరపడండి!!

M. V. R. MOVIES,
తాడేపల్లిగూడెం, West Godavari, (A. P.)

తప్పక చూడండి!
N.N. సిప్పీ సమర్పించు
జెమినీవారి
పత్రంజలి
మనస్తత్వగూఢచార హాంటింగ్ కలర్ చిత్రం
ఈ చిత్రంలోని ఒక్కొక్క సెట్టింగు ఖర్చుతో ఒక్కొక్క తెలుగు చిత్రం తియ్యవచ్చు-అంటూ ప్రజలు పత్రికలు ప్రశంసిస్తున్న చిత్రం!

వర్ధమాన పరిణామాలను ధీర్ఘదర్శిని

వర్తమాన వైరుధ్యాలు చోదకశక్తులు	పేజీలు 30	వెల : 0-20
చరిత్ర నేర్పిన గుణపాఠాలు	పేజీలు 44	వెల : 0-20
మార్క్సిజం - లెనినిజం కమ్యూనిస్టుపార్టీ ఐక్యత	పేజీలు 25	వెల : 0-30

ప్రతులకు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్
ADMARK

అసలు ఆరోగ్యమంటే మీరు ఎలాగైనా చిత్రంలో, వారుకూడా బాగుండాలి కొంచెం కొంచెంలో చూస్తున్నారు.

మీరు ఏది అసలైనదో చెప్పగలరా?

ఒక మంచి ఉత్పత్తికి త్వరలోనే నకలీ ఉత్పత్తి చేయబడుతుంది ఒక్కొక్కప్పుడు నకలీ వస్తువు అసలు ఉత్పత్తిలాగ కనబడుతుంది

కిర్లోస్కార్ 5 హార్స్ పవర్/ఎబి 1 డీసెల్ ఎంజిన్‌కు రంగు, ఆకారము, సైజు మరియు పై డిజైనుకు ఎల్లప్పుడు నకలు తయారుచేయబడుతోంది అయితే కిర్లోస్కార్ ఎబి 1కు నాణ్యత, విశ్వాసనీయత, మరియు సమర్థతతో పనిచేయుట, మొదలగు ప్రమాణములు లేవు అందువలన నకలీదాదులు, దానికి సరిసమానంగా పనిచేయలేవు.

కిర్లోస్కార్ ఎబి 1 వ్యవసాయము మరియు పరిశ్రమ మొదలగు వివిధ ఉపయోగములకు అనువుగా వుండే 'మల్టీ-పర్పస్' డీసెల్ ఎంజిన్

భద్రతత్వము ఆధారపడిన పొదుపుతనము, దాలాకాలం మన్నిక మరియు నిరంతరము కృషిపూర్వకంగా పని చేయుటలో దానికి అదే సాటియైనది ఇంతేగాక, అది సత్వరం ఇచ్చే, అర్థవంతమైన ప్రమాణములు గల, కిర్లోస్కార్‌వారి అమ్మకం తదుపరి సర్వీసు నమ్మకాయం గలది.



Kirloskar
ఎబి-1 హార్స్ పవర్
డీసెల్ ఎంజిన్

అసలైన కిర్లోస్కార్ ఎబి 1-5 హార్స్ పవర్ ఎంజిన్‌ను కొనండి ఎప్పుడు దాని సుఖం బాగుంటుంది!

కిర్లోస్కార్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

భారత వస్త్రాల దిగుమతిపై బ్రిటన్ అనుచిత ఆంక్షలు

లోక్‌సభలో మంత్రి శ్రీ భగత్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

భారత వస్త్రాల దిగుమతిపై బ్రిటన్ ఆంక్షలు విధించడం సబబుగా లేదనే విషయాన్ని బ్రిటన్ దృష్టికి తీసుకొని వెళ్ళామని విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ భగత్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ ఆంక్షలను తొలగించడానికి భారత ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో బ్రిటన్‌తో చర్చలు జరపటానికి ప్రభుత్వం పూనుకోవాలన్న సూచనకు శ్రీ భగత్ నిరాకరించారు. బ్రిటన్‌లో డిపాజిట్ స్కీము ప్రవేశపెట్టిన వెంటనే మన ఎగుమతులు తగ్గిపోయాయని అయితే, గత కొలదిమాసాలుగా తిరిగి ఎగుమతులు పెరుగుతున్నట్లు శ్రీ భగత్, శ్రీ ఎస్. కె. తిరువాయ్యకు చెప్పారు

ఆంక్షలు విధించినప్పటికి బ్రిటన్‌కు భారత్ చేసే వస్త్రం ఎగుమతులు తరుగలేదని ఆయన చెప్పారు.

1966 67 లో భారతదేశ వస్త్ర ఎగుమతులు రు. 84 కోట్లు కాగా, 67-68 లో ఎగుమతులు 90.7 కోట్లకు పెరిగాయి

వ్యవసాయదారులకు గిట్టుబాటు ధరలు యిచ్చేందుకు ఎగిల్ లేదా ప్రయోపాటు రంగాలలో కొనుగోలు ఎత్తకాలేమైనా వున్నాయా యని శ్రీ బారువా అడిగారు.

ఎత్తి ధరను పెంచడంవల్ల రైతులు లాభపడాలని శ్రీ భగత్ చెప్పారు.

పి ఎల్. 480 ప్రతిని దిగుమతి చేసుకోవడానికి భారత ప్రభుత్వం త్వరిత పడుతోందని శ్రీ భగత్ చెప్పారు.

తేయాకు ఎగుమతుల సమష్టి సంస్థ

తేయాకును సమిష్టిగా ఎగుమతి చేసే ఒక సంస్థను నెలకొల్పడానికి ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నట్లు విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభకు చెప్పారు.

ఆ సంస్థ ముందుకువస్తే దానిని ఆహ్వానిస్తామని, లేకపోయినట్లయితే తాము వ్యాపారాన్ని రక్షించుకోవడానికి చర్యలు తీసుకుంటామని శ్రీ భగత్ శ్రీ వజోడియాకు చెప్పారు.

సింహళం యీ సంస్థను నెలకొల్పడానికి యిష్టపడడంలేదని శ్రీ వజోడియా చెప్పారు. సింహళం వాణిజ్యమంత్రి యీ విషయాన్ని సమర్థించేలా శ్రీ వజోడియా చెప్పారు.

ఈ విషయంలో మన దేశానికి సదుపాయం తీవ్రంగానే యోచిస్తున్నట్లు శ్రీ భగత్ సభకు హామీ యిచ్చారు.

సింహళంతో భారతదేశం చర్చిస్తున్నదని, వారు యిందుకు సుముఖంగాలేరని మనము చెప్పాలనుకుని శ్రీ భగత్ అన్నారు.

పంజాబ్ ప్రభుత్వంచే గోధుమ ధరల నిర్ణయం

చండీఘర్, ఏప్రిల్ 22

రైతులు పండించిన గోధుమలకు పంజాబ్ ప్రభుత్వ అధికారులు క్వింటాలు ధరలను యిచ్చింది

మార్కెట్‌లోకి వచ్చే అమ్మకాలు పిల్వడకు ప్రొక్యూర్‌మెంటుధరల ప్రకారం కొనుగోలు చేయబడతాయని ప్రశ్నోత్తరాల సమయంలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ చెప్పారు.

భారత ఆహారసంస్థ, పంజాబ్ సహకార వరుతి బ్యాంకుల సంస్థలకు గోధుమలను ప్రొక్యూర్ చేసే పని అప్పగించారు.

క్వింటాలు గోధుమ ధరను రు 76 75 గా నిర్ణయించినట్లు శ్రీ గుర్నాంసింగ్ చెప్పారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ - టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూరి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆఫ్‌సెట్స్, విజయవాడ-4.